# రేవంత్ కు బ్రదర్స్ సెగ.సైలెంట్ మోడ్ లో పార్టీ లీడర్స్

**హైదరాబాద్,** : తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నియమితులైన నాటి నుంచి భారత రాష్ట్రపతి ఎదురు దాడి చేస్తూనే ఉంది. రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసుకొని విమర్శలు.. ఆరోపణలు.. సొంత మీడియాలో కథనాలు.. ఇవన్నీ గులాబీ పార్టీకి పరిపాటిగా మారిపోయాయి. చివరికి రేవంత్ సోదరుల విషయంలో కూడా గులాబీ పార్టీ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. రేవంత్ సోదరులను లక్ష్యంగా చేసుకొని గులాబీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.రేవంత్ సోదరుల మీద గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఆ పార్టీ సీనియర్ నాయకుడు హరీష్ రావు పక్క వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. రేవంత్ సోదరులు తిరుపతిరెడ్డి.. కొండల్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారని.. ప్రభుత్వం వారికి ఆయాచితంగా భూములు కేటాయిస్తోందని.. వందల కోట్ల విలువైన భూములు అతి తక్కువ ధరకే వారిద్దరికీ లభిస్తున్నాయని కేటీఆర్.. హరీష్ రావు ఆరోపిస్తున్నారు. కొండల్ రెడ్డి వ్యాపారం చేస్తుంటారు. తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గం సంబంధించిన వ్యవహారాలు చూస్తూ ఉంటారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం టెస్ల రాక్ట్ అనే కంపెనీకి భూములు కేటాయించింది. అత్యంత విలువైన భూములను ఏ కంపెనీకి ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిందని.. ఈ కంపెనీ కొండల్ రెడ్డికి జేబు సంస్థ అని గులాబీ పార్టీ ఆరోపణలు చేస్తుంది. రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి అధికారాన్ని ఉపయోగించి.. తన సోదరుడికి భారీగా భూములు కేటాయించారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కుంభకోణాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని గులాబీ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.వాస్తవానికి ఇటువంటి ఆరోపణలను తిప్పికొట్టాల్సిన కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉంటుంది. ఈ వివాదం మీద కాంగ్రెస్ పార్టీ లో ఉన్న సీనియర్ నాయకులు.. మంత్రులు పెద్దగా స్పందించడం లేదు.. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాత్రమే ఈ వ్యవహారం మీద మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని కాస్త రక్షించే పని చేస్తున్నారు.. భూములు కేటాయింపు.. పారిశ్రామిక విధానం.. చట్టబద్ధమైన నిబంధనలు.. ఇలా అన్ని పాటించి కేటాయింపులు జరిపినట్టు ఆయన వివరిస్తున్నారు. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి నిబంధనలు అయితే పాటించారో.. వాటి ఆధారంగానే భూములు కేటాయించామని.. ఇందులో



ఎటువంటి మోసం లేదని ఆయన క్లారిటీ ఇస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వం భూములు ఇచ్చినప్పుడు వాటిని పారిశ్రామిక అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాలి. కర్మా గారాల నిర్మాణం మాత్రమే అందులో చేపట్టాలి. అలా కాకుండా అందులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే ఊరుకోకూడదు. కానీ ఈ విషయాన్ని బలంగా తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విఫలమవుతున్నారు.. ఆ భూముల్లో కుంభకోణానికి పాల్పడే ఆస్కారం లేదనే విషయాన్ని బయటకు చెప్పడంలో అధికార పార్టీ నేతలు విఫలమవుతున్నారు.గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నట్టుగా ఆ కంపెనీకి.. కొండల్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని చెప్పడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమవుతున్నారు. ఇదే నేపథ్యంలో గులాబీ పార్టీ తీవ్రస్థాయిలో రెచ్చిపోతుంది. కొండ రెడ్డి పేరును పదేపదే ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి ఇమేజ్ ను డ్యామేజ్ చేస్తోంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కేవలం కొన్ని విషయాల గురించి మాత్రమే మాట్లాడుతోంది. అసలు ఈ కంపెనీ వెనుక కొండల్ రెడ్డి లేడు అనే విషయం మీద క్లారిటీ ఇవ్వలేకపోతోంది. మొత్తంగా ఈ వ్యవహారం ద్వారా గులాబీ పార్టీ గట్టిగానే పొలిటికల్ మైలేజ్ సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యమంత్రి మీద నెగిటివిటీని స్ప్రెడ్ చేయడం.. రేవంత్ రెడ్డి కుటుంబం అవినీతిమయమైన కుటుంబం అని ప్రజల్లోకి తీసుకెళ్లడం.. రకరకాల డాక్యుమెంట్లను ప్రజల ముందు పెట్టడం వంటి వాటి ద్వారా గులాబీ పార్టీ లబ్ది పొందుతోంది. అయితే ఇటువంటి వాటికి కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ ఇవ్వకపోవడంతో గులాబీ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమని చాలామంది నమ్ముతున్నారు. దీర్ఘకాలంలో ఇటువంటి సంఘటనలు ప్రభుత్వానికి చెడ్డ పేరు మాత్రమే కాదు.. అవసరమైతే అధికారానికి దూరంగా కూడా ఉంచుతాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకోకపోతే ఇక అంతే సంగతులు.

# డబుల్‌డెక్ కారిడార్ డీపీఆర్ రెడీ



**హైదరాబాద్,** : హైదరాబాద్?ముంబయి జాతీయ రహదారిలో చందానగర్?గంగారం వద్ద ఫ్లైఓవర్‌పై మెట్రో వయాడక్ట్ ఉండేలా డబుల్‌డెక్ డిజైన్‌ను ఔఊంఎ, ఊఓఖీఓ సంయుక్తంగా ఖరారు చేశాయి. మియాపూర్?పటాన్‌చెరు మెట్రో విస్తరణతో సమన్వయం చేసేందుకు ఈ నమూనాను ప్రతిపాదించారు. మరోవైపు ఎల్బీనగర్?హయత్‌నగర్‌లోనూ డబుల్‌డెక్ నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి కోరుతున్నారు. అయితే అక్కడ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పటికే సర్వీస్ రోడ్డు వెంట ఖరారై,డీపీఆర్ కేంద్రానికి చేరడంతో మార్పులు చేస్తే ఆలస్యం, వ్యయం పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్ నగరంలో రోడ్డు, మెట్రో మౌలిక వసతులను సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు మరో కీలక అడుగు పడింది. నగరం నుంచి ముంబయి వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో చందానగర్?గంగారం ప్రాంతం వద్ద డబుల్‌డెక్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌ను జాతీయ రహదారుల సంస్థ, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ సంయుక్తంగా ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒకే కారిడార్‌లో రహదారి ఫ్లైఓవర్‌తో పాటు దాని పైన మెట్రో వయాడక్ట్ నిర్మించేలా డిజైన్ రూపొందించారు.ప్రస్తుతం మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రోరైలు విస్తరణకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇదే మార్గంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జాతీయ రహదారుల సంస్థ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపడుతోంది. ఒకే ప్రాంతంలో భవిష్యత్తులో రోడ్డు ఫ్లైఓవర్, మెట్రో మార్గాలను వేర్వేరుగా నిర్మిస్తే భూసేకరణ, స్థల లభ్యత, నిర్మాణ వ్యయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు ప్రాజెక్టులను సమన్వయం చేసి డబుల్‌డెక్ రూపంలో నిర్మించాలనే ఆలోచనకు ప్రాధాన్యం లభించింది. ఫ్లైఓవర్ నిర్మించాల్సిన ప్రాంతాల్లో భవిష్యత్తులో మెట్రో విస్తరణ ఉంటే ముందుగానే డబుల్‌డెక్ నమూనాను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గతంలో సూచించారు. కింద రహదారి వాహనాల కోసం ఫ్లైఓవర్, దాని పైన మెట్రో వయాడక్ట్ ఉండే విధంగా ఈ నిర్మాణం ఉంటుంది. నాగ్‌పుర్‌లో ఇలాంటి డబుల్‌డెక్ కారిడార్‌ను దేశంలోనే తొలిసారిగా నిర్మించారు. ఒకే మార్గంలో రెండు రవాణా వ్యవస్థలకు స్థలం కల్పించడం ద్వారా భూసేకరణ అవసరాన్ని తగ్గించడంతో పాటు నగరాల్లో పరిమిత స్థలాన్ని సమర్థంగా వినియోగించుకోవచ్చన్నది ఈ నమూనా ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ మార్గంలోనూ డబుల్‌డెక్ నిర్మించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టుబడుతున్నారు. అయితే చందానగర్?గంగారం మార్గంతో పోలిస్తే ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఎల్బీనగర్?హయత్‌నగర్ మెట్రో విస్తరణకు సంబంధించిన అలైన్‌మెంట్‌ను ఇప్పటికే సర్వీస్ రహదారి వెంబడి ప్రతిపాదించారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇప్పుడు ఈ అలైన్‌మెంట్‌ను మార్చి ఫ్లైఓవర్‌పై మెట్రోను ఏర్పాటు చేసేలా డబుల్‌డెక్ నమూనాను అమలు చేస్తే ఇప్పటికే సిద్ధం చేసిన డీపీఆర్‌లో మార్పులు చేయాల్సి ఉంటుంది.డీపీఆర్‌లో మార్పులు, కొత్త డిజైన్, సాంకేతిక పరిశీలనలు, అనుమతుల ప్రక్రియ కారణంగా ప్రాజెక్టు అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని మెట్రోరైలు అధికారులు మంత్రికి వివరించినట్లు సమాచారం. అదనంగా నిర్మాణ వ్యయం కూడా పెరిగే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో అలైన్‌మెంట్‌ను కొనసాగిస్తే పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని వారు సూచించినట్లు తెలిసింది.మరోవైపు హైదరాబాద్ మెట్రో రెండోదశకు కేంద్ర అనుమతులు త్వరలో వచ్చే అవకాశం ఉందన్న ఆశాభావం ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మరో రెండు నెలల్లో రెండోదశకు సంబంధించిన అనుమతులు వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆశాభావం వ్యక్తం చేసిన నేపథ్యంలో, మెట్రో మార్గాల తుది అలైన్‌మెంట్, ఫ్లైఓవర్లతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారాయి. భవిష్యత్తులో ట్రాఫిక్ పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని రహదారి, మెట్రో ప్రాజెక్టులను సమగ్రంగా ప్రణాళిక చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు

# 71 లక్షల మంది ఓట్ల తొలగింపు

## ముగిసిన ఎస్ఐఆర్ డెడ్‌లైన్.. తుది జాబితాపై తీవ్ర ఉత్కంఠ

**హైదరాబాద్,** : తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని 3.38 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 71 లక్షల మంది ఓటర్లు అన్‌కలెక్టబుల్ కేటగిరీలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగానికి పైగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉన్నట్లు వెల్లడైంది. ఇక నేటితో ఎస్ఐఆర్ గడువు ముగియడంతో ఇప్పుడు ఫారాల పరిశీలన, ధ్రువీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితా ఎలా ఉండబోతోందన్న దానిపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఇచ్చిన గడువు ముగిసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 71 లక్షల మంది ఓటర్ల వివరాలపై ఇప్పుడు తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ ఓటర్లను అన్‌కలెక్టబుల్ కేటగిరీలో గుర్తించిన నేపథ్యంలో.. తుది ఓటర్ల జాబితాలో వీరి పేర్లు కొనసాగుతాయా లేక తొలగిస్తారా అనేది కీలకంగా మారింది. తెలంగాణలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. సుమారు 70.8 లక్షల మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని లేదా సేకరించలేని కేటగిరీలో ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడించాయి.ఈ సంఖ్య రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో దాదాపు 21 శాతానికి సమానమని ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొంటున్నాయి. వీరిలో సుమారు 9.1 లక్షల మంది మరణించినవారు ఉండగా.. 10.3 లక్షల మంది గైర్హాజరు లేదా ఆచూకీ లభించని వారిగా గుర్తించారు. మరో 43 లక్షల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయినట్లు.. 6.6 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఇప్పటికే అన్‌కలెక్టబుల్ కేటగిరీలోకి వచ్చే ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియ ఉంటుందని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే గడువు ముగియగా.. ప్రక్రియ పూర్తి అయ్యే సమయానికి మరిన్ని ఎన్యూమరేషన్ ఫారాలు అందే అవకాశం ఉండటంతో తుది తొలగింపు సంఖ్యలో మార్పు రావచ్చని భావిస్తున్నారు. ఆగస్ట్ 9వ తేదీ నాటికి సుమారు 3.2 లక్షల ఫారాలు మాత్రమే డిజిటలైజ్ కావాల్సి ఉండగా.. మిగిలిన ప్రక్రియను అధికారులు పూర్తి చేయనున్నారు.ఎస్ఐఆర్‌లో అత్యధికంగా అన్‌కలెక్టబుల్ ఫారాలు నమోదైన ప్రాంతంగా గ్రేటర్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం నిలిచింది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలు కలిపి సుమారు 41.5 లక్షల అన్‌కలెక్టబుల్ ఫారాలు



నమోదు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70.8 లక్షలతో పోలిస్తే ఇవి దాదాపు 58.6 శాతానికి సమానం.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల వివరాలను సేకరించడంలో అనేక ఇబ్బందులు ఎదురైనట్లు తెలుస్తోంది. అద్దె ఇళ్లలో ఉండేవారు తరచూ ఇళ్లను మార్చడం.. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం.. మూసివేసిన ఇళ్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఓటర్లను గుర్తించడం కష్టంగా ఉండటం, మరణించిన ఓటర్ల పేర్లు కొనసాగడం వంటి కారణాలు అన్‌కలెక్టబుల్ కేసులు పెరగడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి.మరోవైపు ఉత్తర, పశ్చిమ తెలంగాణలో ఓటర్ల వివరాల్లో అనామలీస్ (వివరాల్లో తేడా ఉండటం) శాతం ఎక్కువగా నమోదైంది. జిల్లా స్థాయిలో ఆదిలాబాద్‌లో 28.5 శాతం ఓటర్ల వివరాల్లో అనామలీస్ గుర్తించారు. నిజామాబాద్‌లో 27.4 శాతం, నిర్మల్‌లో 26.1 శాతం, మెదక్‌లో 24.6 శాతం, కామారెడ్డిలో 23.9 శాతం, సంగారెడ్డిలో 23.8 శాతం నమోదు అయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చూస్తే ఆదిలాబాద్‌లో 30.4 శాతం అనామలీస్‌తో అత్యధికంగా ఉండగా.. నారాయణఖేడ్‌లో 29.3 శాతం, నిజామాబాద్ అర్బన్‌లో 28.4 శాతం, షాద్‌నగర్‌లో 28.3 శాతం, నిర్మల్‌లో 28.29 శాతం, నిజామాబాద్ రూరల్‌లో 28.1 శాతం నమోదయ్యాయి.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు సుమారు 2.64 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసి.. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ధ్రువీకరించినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 78.1 శాతానికి సమానం. ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు ముగియడంతో ఇప్పుడు అధికారుల తదుపరి చర్యలపై దృష్టి నెలకొంది. ఇప్పటికే అందిన ఫారాల పరిశీలన, డేటా ధ్రువీకరణ, అభ్యంతరాలు-దరఖాస్తుల పరిశీలన వంటి ప్రక్రియల తర్వాతే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయన్నది స్పష్టమవుతుంది.

# గౌరవెల్లి పై ఎన్జీటీ కేసు రద్దు చేయించడంలో ప్రభుత్వం విఫలం

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

**హుస్నాబాద్** : హుస్నాబాద్ మెట్ట ప్రాంతానికి జీవనాధారమైన గౌరవెల్లి రిజర్వాయర్ పై ఉన్న ఎన్జీటీ కేసును తొలగించి ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు.శనివారం హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడిచినా స్థానికంగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం ఎన్జీటీ కేసును రద్దు చేయించలేకపోయాడని విమర్శించారు. ముంచుకొస్తున్న కరువు పరిస్థితుల దృష్ట్యా వెంటనే ఎన్జీటీ కేసును ఎత్తివేయించి ప్రాజెక్టులో నీళ్లు నింపినట్లైతే బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండుతాయి అన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నింపే బాధ్యతను మంత్రి పొన్నం తీసుకోవాలని సూచించారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును పూర్తిచేసి ట్రయల్ రన్ కూడా చేసి నీళు నింపామని చెప్పారు. ఇప్పుడు ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రాజెక్టు పూర్తి కావడం తట్టుకోలేక కొందరిని ఉసిగొలిపి ఎన్జీటీలో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని ఆరోపించారు. వాళ్లు వేయించిన కేసులు ఇప్పుడు వారి మెడకే చుట్టుకున్నాయని ఎద్దేవా చేశారు.కేవలం పర్యావరణ అనుమతుల కేసులు కోర్టు కొట్టి వేయడంతోనే పటాకాలు కాల్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన అడ్డంకి అయిన ఎన్జీటీ కేసు అలాగే ఉందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు.ఇకముందు పర్యావరణం, ఎన్జీటీ అనుమతులపై కోర్టుకు రావద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అనేది గమనించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం లోను, ప్రధాన సమస్యల పరిష్కారం లోను ఇక్కడి నాయకులు దృష్టి సారించడం లేదని అన్నారు. రహదారుల్లో బొమ్మలు పెట్టి అక్కడక్కడ పార్కులు కట్టి కేవలం పై మెరుగులకు సంబంధించిన పనులు చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఇప్పటికైనా మేడ్ మానేరు తోటపల్లి ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు..దేవాదుల, కాకతీయ కాలువ ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్వరలోనే గౌరవెల్లి రిజర్వాయర్ ను కూడా నింపి అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్ మండలాలకు సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రిని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఎదురయ్యే తాగునీటి సమస్యల పై ప్రజలు చేసే ఆందోళనలు, ఉద్యమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాములవాడలో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ : సిర్పూర్ (యు) మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాములవాడ లోని మా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంతో నిబద్ధతో తమ విధులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులను పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా,వారిలో క్రమశిక్షణ, మంచి నడవడిక, దేశభక్తి, పరిశుభ్రత,నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు సమయ పాలనతో పాఠశాలకు హాజరై, ప్రతి విద్యార్థి యొక్క అభ్యసన స్థాయిని గుర్తిస్తూ, వారికి అర్థమయ్యే విధంగా కృత్యాధార ఆధారంగా బోధిస్తున్నారు. బలహీనంగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నారు. ఆటలు, పాటలు, కథలు మంచి ఎఓలు, మంచి కార్యకలాపాల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతూ ఆనందదాయకమైన విద్యను అందిస్తున్నారు. విద్యార్థుల హాజరు, ఆరోగ్యం, పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం మరియు వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తల్లిదండ్రులతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, వారి పిల్లల చదువు, మరియు ప్రవర్తనలో ఉన్న పురోగతిని తెలియజేస్తున్నారు. మా పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి ప్రేమతో,బాధ్యతతో బోధిస్తున్న మా ఉపాధ్యాయులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.పాఠశాల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయం. మా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ఎంతోగొప్పదని ప్రశంసించారు. తదనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అబ్బురపరిచే విధంగా ఉన్నాయని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాథోడ్ రాజేశ్వర్ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ, విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానంలో ఎదిగి దేశ సేవకై పాటు పడాలనీ, ఉపాధ్యాయుల అంకిత భావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి కలిసినప్పుడే పాఠశాల మరింత అభివృద్ధి చేందుతుందనీ తెలియ జేశారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్ధలు, గ్రామ సర్పంచ్ టేకం శాంతబాయి, ఉపసర్పంచ్,వార్డు మెంబర్స్, ఎఆం చైర్మన్ పెందోర్ శంకర్, ఃఏఖ మండలాధ్యక్షులు మానిక్ రావ్, గ్రామస్తులు, మహిళలు,యూత్ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త,మధ్యాహ్న భోజన నిర్వాహకులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి మేస్రం మంజులా, కనక కైలాష్ గార్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదివార స్వామి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

కమాన్ పూర్ : కమాన్పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు. ఈ మేరకు శ్రీ ఆదిపర్వా స్వామి ప్రాంగణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈనెల 23 నుండి 26వ తేదీ వరకు కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగే స్వామివారి జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శీను బాబు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వీరితో పాటు ప్రభుత్వ విప్ విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ సిపి అంబర్ కిషోర్జా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లా డిసిపి రామ్ రెడ్డి అదనపు కలెక్టర్ శ్రీరాములు, మంథని ఆర్డిఓ సురేష్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సింగరేణి జిఎంలు సుంకరి మధుసూదన్ ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ ఆది 2 జిఎం లక్ష్మిపతి గౌడ్ అలాగే ఎన్టీపీసీ జిఎం లకు ఆహ్వాన పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు , వీరితోపాటు స్థానిక తహసిల్దార్ ముస్త్యాల వాసంతికి ఎంపీడీవో సాదినేని ప్రియాంకకు ఎంపీడీసీఎల్ కిడి ఈ ప్రభాకర్క ఏ డి ఈ వెంకటనారాయణ కి మండల సర్పంచులకు మరియు వివిధ పార్టీల నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రాలు అందజేయడం జరిగింది అని తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై దీని విజయవంతం చేయాలని మా పాలకవర్గం తరఫున కోరుచున్నాము అని అన్నారు. అలాగే స్వామివారి విశిష్టతను ప్రముఖ పూజారి రామానుజన్ తెలియజేశారు. ఈనెల 23న ఆదివారం విష్ణు సహస్రనామ పారాయణం అంకురార్పణ రక్షాబంధనం నృత్యం గ్రహణం, 24న విద్యాభిషేకం గోపూజ ఆదివారహవనము 25న నిత్యాభిషేకం శ్రీ ఆదివార స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 26న 108 కలశములతో అభిషేకం నిర్వహించబడునని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆదిమర స్వామి ప్రాంగణంలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ దామోదర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తీగల రాజయ్య గౌడ్ ,పిల్లి రాజు ,మల్యాల మల్లేష్ ,బూస శ్రీనివాస్ ,కొంత శ్రీనివాస్ ,చాట్ల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న రోడ్డుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 90 లక్షల రూపాయలు మంజూరు చేయించి పూర్తి చేయించడం జరిగింది. వారికి మా పాలకవర్గాలకు తరపున ధన్యవాదాలు అని చైర్మన్ అన్నారు.

# బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పోలీసులు

బద్వేలు : బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో వివిధ పార్టీల రాజకీయ నాయకులు అధికారులు పోలీసులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. విద్యార్థులు జాతీయ జెండాలు చేత పట్టుకొని బద్వేలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి బద్వేల్ ఆర్డీఓ బద్వేల్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ఏ. చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మునిసిపల్ కమిషనర్ యం. కృష్ణ సి.సుమన్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ బి. హరినాథ్ రెవెన్యూ ఆఫీసర్ గంగారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ జి.రమణయ్య పాల్గొన్నారు.

డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం, ఆగస్టు,21, 2026

# సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి :: మంత్రి అడ్లూరి

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి- సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలి- శాఖల మధ్య సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించాలి- మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**







జగిత్యాల, ఆగస్టు20,(డీకే చాటింపు) రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, గురువారం పరిశీలించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.

పర్యటనలోని ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.శంకుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ క్యాంప్‌కు చేరుకుని నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయులు,మాల్యాల,మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. శంకుస్థాపన కార్యక్రమాలు నిర్ణీత సమయానికి సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, బారికేడింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖికి అన్ని ఏర్పాట్లు చేయాలి**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మంత్రి నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలి జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని మంత్రి సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, నిర్మాణ దశలు, పెండింగ్ అంశాలు, రెవెన్యూ సమస్యలు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.మంత్రి అడిగే వివరాలను వెంటనే అందించే విధంగా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, అసంపూర్ణ సమాచారం లేదా ఆలస్యానికి అవకాశం లేకుండా ముందస్తుగా అన్ని వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

**సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి**

మంత్రి పర్యటనలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కార్యక్రమాల నిర్వహణలో చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో నిర్వహించే గృహ ప్రవేశాల కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పలు కాలనీలు పరిశీలనకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, సంబంధిత అధికారులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాంకేతిక విప్లవానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ వేసిన పునాదులే కారణమన్న హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెంది శశిధర్ రెడ్డి

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు




ఎల్బీనగర్, ఆగస్టు 20( డీకే చాటింపు) నేటి సాంకేతిక విప్లవానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ వేసిన పునాదులే కారణమని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెంది శశిధర్ రెడ్డి ఉన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ కమాన్ వద్ద నవ భారత నిర్మాత, నవ యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెంది శశిధర్ రెడ్డి . ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. యువత, సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్‌గాంధీ చేసిన కృషి కారణంగానే టెక్నాలజీలో దేశం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి, యువతకు కొత్త అవకాశాలు కల్పించేందుకు, సాంకేతికతను దేశ అభివృద్ధితో అనుసంధానించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.యువతకు ప్రేరణగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, జలంధర్ రెడ్డి,చంద్రశేఖర్, రాము,రాంరెడ్డి, నాగిరెడ్డి, మధుసూదన్, గోవర్ధన్, పరమేష్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

క్యాతన్ పల్లి (డీకే చాటింపు): రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడు తూ.., రాజీవ్ గాంధీ భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దేందుకు ఎంతో దూరదృష్టితో పనిచేశారని అన్నారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటి భారతదేశ ప్రగతికి బలమైన పునాదులు వేశాయని పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ, దేశ భవిష్యత్తు కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్మాట్లాడుతూ,... రాజీవ్ గాంధీ దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దార్శనిక నాయకుడని అన్నారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయడం వంటి నిర్ణయాలు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సాంకేతికతను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మాజీ జెడ్పీటీసీ యాకూబ్ అలీ , అధికార ప్రతినిధి మొట్టే సుధాకర్ మాట్లాడుతూ..., రాజీవ్ గాంధీ దేశ సమగ్ర అభివృద్ధి, ఐక్యత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ కౌన్సిలర్లు దాముక శిరీష, పల్లె శ్రీదేవి, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలం సత్యనారాయణ, నాయకులు గోపు రాజం, దాముక రమేష్, వనం యాదగిరి, ఎర్రబెల్లి రాజేష్, కట్ల రమేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలేటి వెంకటేష్, బోనగిరి రవీందర్, రంజిత్ కుమార్, గోళ్ల మల్లేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు దీప, పుష్ప, రాజేశ్వరి, లక్ష్మీ కార్యకర్తలు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో కోటగిరి లో 23 న మెగా హెల్త్



నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు20(డీ కే చాటింపు): రామకృష్ణ మఠం హైదరాబాద్ మరియు రామకృష్ణ సేవా సమితి కోటగిరి ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తారీకు ఆదివారం హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ సేవాసమితి ఇన్చార్జి గోగినేని శివ శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి హెల్త్ క్యాంపును కోటగిరి మరియు పోతంగల్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న పేదవారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ పోస్టర్లను ఈరోజు రిలీజ్ చేయడం జరిగింది . భాగ్యనగర్ నుంచి నిష్ణాతులైన డాక్టర్ల బృందం ఈ క్యాంపులో ఉంటారని కావున కోటగిరి పోతంగల్ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మధు కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ భీమ సాయి రెడ్డి సీనియర్ సిటిజన్స్ కోటగిరి అధ్యక్షుడు బర్ల సత్యనారాయణ బాన్సువాడ నియోజకవర్గం నాయకుడు తోట శ్రీకాంత్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి గంగాధర్ అదేవిధంగా వివేకానంద స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోతంగల్ ,కోటగిరి మండలాల ఎమ్మార్పీఎస్ మండల కమిటీల ఏర్పాటు




నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 20 (డి కె చాటింపు): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయుట గురించి గురువారం రోజు పో తంగల్ ప్రెస్ క్లబ్లో ,బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి నాయకుడు సోంపూర్ పోచీరాశీ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు .తేదీ 22 ఆగస్టు 2026 రోజున రెండు మండలాల కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ రెండు మండలాలకు సంబంధించి ఎమ్మార్పీఎస్ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు. ఈ రెండు మండలాల కమిటీలు ఏర్పాటు చేయడానికి ముఖ్య అతిథిగా నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. శనివారం రోజు ఉదయం కోటగిరిలో మధ్యాహ్నం పోతంగల్ లో కమిటీలు ముఖ్య అతిథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. ప్రెస్ మీట్ లో నేరెళ్ల అశోక్, హరినాథ్ , సాయినాథ్, గంగాధర్ సాయిలు, లాలయ్య , శ్రీనివాస్ ,పోశెట్టి అశోక్ లు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

# పేరపల్ల జయమ్మ చెరువు భూముల సమగ్ర రీ సర్వే

- నాలుగు టీమ్ లు ఏర్పాటు -భూసేకరణలో ఆక్రమాల నేపథ్యంలో...!? -మళ్లీ మొదటికి వచ్చిన భూసేకరణ... -అసలు ఏం జరుగుతుంది... -అంత అయోమయం..ఆపై భూ రీ సర్వే...!



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా నారాయణపేట మండలం పేరపల్ల జయమ్మ చెరువు భూసేకరణలో పెద్ద ఎత్తున అక్రమాలు,రికార్డుల తారుమారు అయినట్లు వస్తున్న కథనాల నేపథ్యంలో భూముల సమగ్ర రీసర్వేకు ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.ఇందులో భాగంగా భూముల సమగ్ర రీ సర్వేకు జిల్లా అధికారులు ప్రత్యేకంగా 4 టీములను ఏర్పాటు చేసినట్లు సమాచారం.ఈ టీమ్ల ద్వారా పేరపల్ల గ్రామంలో ఈ మేరకే సేకరించిన పట్టా,ప్రభుత్వ భూములను తిరిగి రీ సర్వే చేయనున్నారు.ముందుగా పట్టా భూములో ఎంతమంది రైతుల నుంచి ఏ మేరకు భూమి సేకరించారనే వివరాలను సేకరించనున్నారు.ఆ తర్వాత ప్రభుత్వ భూమిని ఎంత సేకరించారు..ఆ పరిధిలో రైతులు ఎంత మంది ఉన్నారు అనే వివరాలను సేకరించనున్నారు.అసైన్మెంట్ భూమి వివరాలను కూడా సేకరించనున్నారు.వీటి ద్వారా భూసేకరణలో ఏ మేరకు ఆక్రమాలు జరిగినవి అనే విషయాన్ని తెలుసుకునేందుకు వీలు కలుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.అయితే పేరపల్ల గ్రామ పరిధిలో జరిగిన భూసేకరణ వివరాలను విలేకరులకు అందించేందుకు స్థానిక తాహసిల్దార్ కార్యాలయ అధికారులు నిరాకరించారు. మీకు ఏమైనా వివరాలు కావాలంటే భూసేకరణ విభాగం నుంచి తీసుకోవాలని డీటీ రామకృష్ణ విలేకరులకు తెలిపారు. ఇదిలాఉండగా భూసేకరణకు సంబంధించి ఎలాంటి వివరాలు కార్యాలయం దాటి బయటికి పోరాదనే ఉద్దేశ్యంతోనే రెవెన్యూ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

నేతల విలేకరుల సమావేశంలో

భూసేకరణ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఆక్రమాలు జరిగినట్లు వస్తున్న కథనాల నేపథ్యంలో ఒకవైపు అధికార పార్టీ వారు ఆ గ్రామ ప్రజలు,నేతలతో విలేకరుల సమావేశాన్ని పేరపల్ల గ్రామంలో ఏర్పాటు చేసి నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకంలో పేరపల్ల జయమ్మ చెరువు దగ్గర చేపట్టిన భూ సేకరణలో ఎలాంటి ఆక్రమాలు చోటు చేసుకోలేదని ఖండిస్తూ వస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు భూముల రీ సర్వేకు ప్రత్యేకంగా నాలుగు టీములను ఎందుకు ఏర్పాటు చేశారు అనేది అంతుచిక్కని ప్రశ్న..!?ఇదే విషయంపై నారాయణపేట ఆర్డీవో రమేష్ విలేకరులతో మాట్లాడుతూ భూ రీ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో జరుగుతుందని,అందులో భాగంగా నారాయణపేట మండలం పేరపల్ల జయమ్మ చెరువు భూసేకరణను తిరిగి సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు.భూముల రీ సర్వే అంశంపై పూర్తిస్థాయి వివరాలను వెల్లడించేందుకు ఆర్డీఓ రమేష్ నిరాకరించారు. దాంతో ఈ భూసేకరణలో ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారులతో ప్రత్యేక సమావేశం

ఇదిలా ఉండగా నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూముల రీ సర్వే విషయంపై నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ రమేష్ నారాయణపేట, ఉట్కూరు,దామరగిద్ద మండలాలకు చెందిన రెవిన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక తాహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ సుశీల,డిటి రామకృష్ణ,ఆర్ఐ మల్లేష్, జిపిఓలు,సర్వేయర్ల టీమ్ ఉట్కూరు ఆర్ఐ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పేరపల్ల జయమ్మ చెరువు కట్ట పెంపు,ముంపు భూముల గుర్తింపులో అనర్హులకు పరిహారాలు కట్టేందుకు పేర్లు మార్చారనే విమర్శలు వచ్చిన నేపథ్యంలోనే ఈ సమావేశం జరగడం విశేషం. జయమ్మ చెరువు కట్టను పెంచడం ద్వారా సుమారు 326.34 ఎకరాలు ముంపునకు గురవుతాయని అధికారులు గుర్తించారు. అసైన్మెంట్ కమిటీ పేరిట ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించి అనర్హులకు లబ్ది చేకూర్చేలా రికార్డులను మార్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ భూసేకరణ వ్యవహారం వివాదాస్పదం కావడంతో బాధిత రైతుల ఆందోళనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భూముల సమగ్ర రీసర్వేకు ఆదేశాలు జారీ చేసింది. నిజమైన రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోనున్నారు.

## వివేకానంద నగర్‌లో ప్రమాదకరంగా ఉన్న
# ట్రాన్స్‌ఫార్మర్ పునాదికి మరమ్మతులు

ఎల్బీనగర్,( డీకే చాటింపు) గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ పునాది ప్రమాదకరంగా మారడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు.స్థానికుల సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. వారు సూచనల మేరకు విద్యుత్ శాఖ ఏఈ ప్రీతీ గారి ఆదేశాలతో అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పునాదికి మరమ్మతు పనులు చేపట్టారు.మరమ్మతు పనులను బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.స్థానికుల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు స్పందించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ




కార్యక్రమంలో ఏఈ ప్రీతీ, లైనమన్ సాయి, యు బి డి ప్రవీణ్, కాలనీ వాసులు జగదీశ్, అరవింద్, దింపు మరియు బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, రఘునందన్ జోషి, టీంకు, వంశీ, టీంకు తదితరులు పాల్గొన్నారు.

# టీబి ముక్త భారత్ పై స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ

నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 20 ( డీకే చాటింపు): ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులకు టిబి ముక్తభారత్ అభియాన్ పై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ భవిష్ మిస్రా గారు, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు , పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ భవేష్ మిశ్రా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పోషకాహార పారితోషము (డిబిటి) ను జనవరి నుండి జూన్ వరకు మంజూరైన నిధులను 100% పూర్తి చేయాలన్నారు, జిల్లాలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే పూర్తి చేసినందున మిగతాది త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా 126 క్షయ వ్యాధిగ్రస్తులకు ఆధార్ లింకు బ్యాంక్ అకౌంట్ లేనందు వల్ల డిబిటి తిరస్కరించడం జరిగింది కావున వారిని కూడా ఆధార్ లింక్ బ్యాంక్ అకౌంట్ లను చేయించి డిబిటి నీ ఇవ్వాలన్నారు. అన్ని మండలాలలో ఉన్న ప్రత్యేక అధికారుల సహాయ సహకారాలతో స్వచ్ఛంద సేవా సంస్థలను మోటివేట్ చేస్తూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్లు ఇచ్చే లాగా చూడాలన్నారు. క్షయ వ్యాధిపై వివరణాత్మకమైన సమాచారం కంటే క్షేత్రస్థాయిలో సాధించిన లక్ష్యం మరియు ఎదురైన అవరోధాలను దృష్టిలో ఉంచుకొని మిగతా లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్వరి గారు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 975 క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతి మండలంలో ఉన్న స్పెషలాఫీసర్, ఐదుగురు ఎన్సిసి వాలంటీర్లు మరియు ఐదుగురు మేరా యువభారత్




వాలంటీర్లతో కలిపిఆ మండలంలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తుల పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఒక క్షయ వ్యాధిగ్రస్తుడికి పోషకాహార కిట్టును ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. నిక్షయ్ పోర్టల్ ను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, నిక్షయ్ మిత్ర లో సైకో సోషల్ మిత్ర, న్యూట్రిషన్ సపోర్ట్ మిత్ర, దయాగ్నోసిస్ సపోర్ట్ మిత్ర గా నమోదు చేయాలన్నారు. ఆ తర్వాత క్షయ వ్యాధికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని పిపిటి ద్వారా డిటిసి ఓ డాక్టర్ దేవీ నాగేశ్వరి చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాయన్న, జడ్పీ సీఈవో సాయా గౌడ్, డి ఐ ఓ డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్యాధికారి నిజాంబాద్ డివిజన్ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ నవ్య, ఫీల్డ్ అధికారి రవి గౌడ్ వివిధ మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు



**హైదరాబాద్,** .2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు–2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు.భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్–1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# సీడ్ యాక్సిస్ రోడ్ రెడీ

**అమరావతి, :** .ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి ముహూర్తం ఖరారైంది. రాజధాని నగరానికి లైఫ్‌లైన్‌గా చెప్పుకుంటున్న సీడ్ యాక్సిస్ రోడ్డులోని అత్యంత కీలకమైన భాగం ఆగస్టు 13 నుంచి ప్రజలకు అందుబాటులోకి రాబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక రహదారితోపాటు, ప్రజాప్రతినిధుల కోసం నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లను కూడా అదే రోజున అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు అంటే 12 ఆగస్టు ముఖ్యమంత్రి కాన్వాయ్‌తో ఈ రహదారిపై అధికారికంగా ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌లో అత్యంత కీలకమైన ఈ రహదారిని టెక్నికల్‌గా ఇ–3 రోడ్డుఅని పిలుస్తారు. ఇది రాజధాని నగరంలోని ఉత్తరం నుంచి దక్షిణానికి ఉండే 17 ప్రధాన ఎన్ సిరీస్ రోడ్లను ఒకదానితో ఒకటి కలిపే మార్గం. ఈ సీడ్ యాక్సిస్ రోడ్డు మొత్తం పొడవు 21.78కిలోమీటర్లు. ఇది దొండపాడు గ్రామం వద్ద ప్రారంభమై రాయపూడి, వెంకటపాలెం, పెనుమాక, ఉండవల్లి, తాడేపల్లి గ్రామాల మీదుగా సాగి మణిపాల్ ఆసుపత్రి వద్ద జాతీయ రహదారితో కలుస్తుంది. ఈ రోడ్డుకు సంబంధించి రైట్ ఆఫ్ వే 60 మీటర్లుగా నిర్ణయించారు. భవిష్యత్‌లో దీనిని 8 నుంచి 9 లేన్‌ల వరకు విస్తరించేలా ప్రభుత్వం ప్లాన్ చేసింది. ప్రస్తుతం 11 మీటర్ల వెడల్పుతో కూడిన క్యారేజ్ వేస్, సర్వీస్ రోడ్లు, సెంట్రల్ బీఆర్‌టీఎస్ కారిడార్‌తో నిర్మించారు. మూడు దశల్లో అభివృద్ధిఈ భారీ ప్రాజెక్టును అధికారులు మూడు దశలుగా విభజించారు. ఫేజ్–1 పొడవు 14. 35 కిలోమీటర్లు. ఇది దొండపాడు నుంచి వెంకటపాలెం (మంతెన ఆశ్రమం) వరకు ఉంటుంది. ఇది ఇప్పటికే పూర్తి అయ్యి రాకపోకలు



సాగుతున్నాయి. రెండోది 3.92 కిలోమీటర్ల పొడవు ఉన్న ఫేజ్ –2. వెంకటపాలెం నుంచి ఉండవల్లి వరకు సాగుతుంది. ఈ భాగమే ఆగస్టు 13న ప్రారంభమవుతుంది. భూసేకరణ సమస్యలు, కోర్టు వ్యాజ్యాలను అధిగమించి ప్రభుత్వం ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసింది. 3.50 కిలోమీటర్ల పొడవు ఉన్న ఫేజ్ –3 ఉండవల్లి నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు నిర్మిస్తున్నారు. ఇందులో ఒక భారీ ఎలివేటెడ్ కారిడార్ 320 మీటర్ల ఐకానిక్ కేబుల్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ రహదారిలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నవి ఉండవల్లి వద్ద నిర్మించిన భారీ స్టీల్ బ్రిడ్జ్‌లు. 110 మీటర్ల పొడవుతో బకింగ్‌హమ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మించారు. దానిపై తారు పనులు పూర్తి చేశారు. రాజధానికి వరదముప్పు లేకుండా చేసే కొండవీటి వాగుపై 284మీటర్‌ల పొడవుతో అధునాతన స్టీల్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాన్ని కేవలం ఒక రహదారిగానే కాకుండా, ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణానది, కొండవీటి వాగు అందాలను చూసేందుకు ఇక్కడ ప్రత్యేక వ్యూ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు.

# క్యాష్ కంట్రావర్సీలో మంత్రిగారు

**హైదరాబాద్,** , విదేశాలలో ఉన్న మనవాళ్లు ఇండియాకు డబ్బులు పంపిస్తుంటారు. ఇది ఎప్పటినుంచో జరుగుతున్నది. కానీ ఆ మంత్రి గారు దీనిని మార్చేశారు. ఏకంగా తెలంగాణ నుంచి విదేశాలకు డబ్బులు తీసుకెళ్లారు. అదికూడా కట్టల కొద్దీ నోట్లతో వెళ్లారు. చివరికి అడ్డంగా దొరికిపోయారుఆ మంత్రి మీద అనేక రకాలుగా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆయన భార్య ఏకంగా రంగంలోకి దిగి కమిషన్ ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తారని అభియోగాలు ఉన్నాయి. పైగా ఆయన నీతి వాక్యాలు చెప్పడంలో దిట్ట. తనకు తాను సంఘసంస్కర్తను అని చెప్పుకుంటారు. కానీ లోపల మాత్రం కమిషన్లు లాగుతూ ఉంటారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మంత్రి పర్సంటేజ్ మినిస్టర్ అవతారం ఎత్తారు. కీలకమైన శాఖలను ఆయన తన వద్ద పెట్టుకున్నారు. అందులో భారీగా కాంట్రాక్టులు.. బిల్లులను మంజూరు చేయడానికి కమిషన్లు వసూలు చేయడం ప్రారంభించారు. ఈయనకు 30% కమిషన్ మినిస్టర్ గా పేరుంది. దీన్నిబట్టి సదరు మంత్రివర్యుల వసూళ్ల స్థాయి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.మంత్రిగారి భార్య వసూళ్ల వ్యవహారాన్ని చక్కబెడతారని సమాచారం. మీడియం, బిలో మీడియం అమౌంట్లు మొత్తం సదరు మంత్రిగారి భార్యనే సెటిల్ చేస్తారు. హై రేంజ్ అమౌంట్ ను మాత్రమే మంత్రిగారు చూసుకుంటారు. ఇక ఇటీవల ఆ మంత్రి గారు విదేశాలకు వెళ్లారు. అక్కడికి వెళుతూ భారీగా డబ్బులను తీసుకెళ్లారు. అయితే ఇమ్మిగ్రేషన్ అధికారులు విమానాశ్రయంలో అడ్డుకోవడంతో మంత్రిగారికి ఒక్కసారిగా షాక్ తగిలింది.

# రేవంత్ మార్క్ సింగిల్ హ్యాండ్ ఫైట్

**హైదరాబాద్** .తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న పొలిటికల్ వార్ రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ప్రతిపక్షం ప్రభుత్వంపై దాడిని పీక్స్‌కు తీసుకెళ్లింది. టెస్సరాక్ట్ భూ కేటాయింపుల వివాదం, మూసీ ప్రక్షాళన వ్యయం, సీఎం రేవంత్ రెడ్డి సోదరుల ప్రమేయం, లగచర్ల ఘటన, హైడ్రా కూల్చివేతలు తదితర అంశాలను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం రోజుకో ప్రెస్‌మీట్, సోషల్ మీడియా క్యాంపెయిన్లతో హోరెత్తిస్తోంది. అయితే, ఈ స్థాయి పొలిటికల్ అటాక్‌ను ఎదుర్కొని, ప్రభుత్వ ఇమేజ్‌ను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వైపు స్పష్టమైన కమ్యూనికేషన్ గ్యాప్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.బీఆర్ఎస్ నేతలు గుప్పించే పొలిటికల్ ఆరోపణలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ప్రధానంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక్కరే మీడియా ముందుకు వస్తున్నారు. అయితే, శ్రీధర్ బాబు శైలి అత్యంత విద్యావంతమైనది, సాంకేతికాంశాల చుట్టూ తిరిగేది. ఆయన పాలసీ రూల్స్, చట్టపరమైన నిబంధనలను కూలంకషంగా వివరించినప్పటికీ.. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అగ్రెసివ్ , మాస్ పొలిటికల్ అటాక్‌ను కౌంటర్ చేయడానికి ఆ వివరణలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పొలిటికల్ ఆరోపణలకు సమాధానం పొలిటికల్ లాంగ్వేజ్‌లోనే ఉండాలి తప్ప, కేవలం టెక్నికల్ డిఫెన్స్ ఇవ్వడం వల్ల ప్రతిపక్షాలు సృష్టించే నెరేటివ్ జనాల్లోకి బలంగా వెళ్లే ప్రమాదం ఉందనేది క్యాడర్ భావన.రేవంత్ కేబినెట్‌లో బలమైన వాగ్ధాటి, ప్రతిపక్షాలను ఉతికిఆరేయగల సీనియర్ నేతలు, మంత్రులు ఉన్నప్పటికీ.. ప్రతిపక్ష దాడిని ఎదుర్కొనే విషయంలో వారు మౌనం దాల్చడం గమనార్హం.



గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడిన పలువురు కీలక నేతలు, ప్రస్తుతం తమ తమ శాఖలకే పరిమితమవుతున్నారు తప్ప, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యతను తమ భుజాన వేసుకోవడం లేదు. దీని వెనుక పార్టీలోని అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం ఉందా? లేక సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగే వరకు వేచి చూసే ధోరణి ఉందా? అనేది కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది.నేటి రాజకీయాల్లో సోషల్ మీడియానే ప్రధాన ఆయుధం. బిఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ అత్యంత సమర్థవంతంగా ప్రతికూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ సోషల్ మీడియా వింగ్ మాత్రం దానికి తగిన స్థాయిలో, అంతే వేగంగా డిఫెన్స్ లేదా కౌంటర్ అటాక్ చేయలేక పోతోంది.

# బిడ్ వేసి చేతులెత్తేసిన బిల్డర్.. రూ.5 కోట్లు లాస్

**హైదరాబాద్,** : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనం సృష్టిస్తూ కోకాపేట ప్లాట్ నంబర్ 17లో 4.59 ఎకరాల భూమికి ఎకరాకు రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ వేసిన వజ్రా కన్‌స్ట్రక్షన్స్ చెల్లింపులు చేయలేకపోయింది. దీంతో వేలం నిబంధనల ప్రకారం హెచ్ఎమ్‌డీఏ సదరు సంస్థ చెల్లించిన రూ. 5 కోట్ల ఈఎమ్‌డీ డిపాజిట్‌ను జప్తు చేసింది. ప్రీ–లాంచ్ విక్రయాల ద్వారా నిధులు సమీకరించాలనే వ్యూహం ఫలించకపోవటంతో భూమితో పాటు డిపాజిట్‌నూ సదరు సంస్థ కోల్పోయింది. కాగా, ఈ భూమిని మళ్లీ వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన కోకాపేట నియోపొలిస్ భూముల వేలంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వేలంలో రికార్డు స్థాయిలో భారీ బిడ్ వేసి ప్లాట్‌ను దక్కించుకున్న వజ్రా కన్‌స్ట్రక్షన్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్ణీత గడువులోగా నిధులు చెల్లించలేక చేతులెత్తేసింది. దీంతో వేలం నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ.. హెచ్ఎండీఏ సదరు నిర్మాణ సంస్థ భద్రతా డిపాజిట్‌గా చెల్లించిన రూ. 5 కోట్ల అర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఓఆ)ని జప్తు చేసింది.కోకాపేట ప్లాట్ నంబర్ 17లోని 4.59 ఎకరాల భూమికి వజ్రా కన్‌స్ట్రక్షన్స్ ఎకరాకు ఏకంగా రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ దాఖలు చేసి భూములు దక్కించుకుంది. ఈ లెక్కన ఆ భూమి మొత్తం విలువ అవసరమైన పూర్తి ఆర్థిక ఇన్వెస్ట్‌మెంట్ సొంతంగా లేనప్పటికీ.. ప్రాజెక్టు ప్రకటించి ప్రీ–లాంచ్, ఓపెన్ టు పబ్లిక్ విక్రయాల ద్వారా కొనుగోలుదారుల నుంచి ముందస్తుగా నిధులు సమీకరించి ప్రభుత్వానికి చెల్లించవచ్చని ఆ సంస్థ భావించింది. అయితే మార్కెట్‌లో ఆశించిన స్థాయిలో ప్రీ–లాంచ్ విక్రయాలు జరగకపోవడంతో ఆ వ్యూహం ఫలించలేదు.నిర్ణీత గడువు ముగిసినా డబ్బులు చెల్లించకపోవటంతో రూ. 5 కోట్ల డిపాజిట్‌ను హెచ్ఎండీఐ జప్తు చేసింది.

# లావాదేవీలపై వడ్డన వద్దు ఇది ఉచితంగా, సార్వత్రికంగా ఉండాలి.....

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా యూపీఐ లావాదేవీలపై చార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. డిజిటల్ ఇండియా పేరుతో డిజిటల్ చెల్లింపులు, యూపీఐ (యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ని ఉచితంగా ప్రజలకు అందించే సేవగా పెంచి పోషించడానికి మోడీ ప్రభుత్వం దూకుడుగా ప్రయత్నించింది. నగదు చెల్లింపులు నిలిపివేసి, డిజిటల్ లావాదేవీలను ఉపయోగించాలంటూ ప్రధాని మోడీ ప్రజలకు, చిన్న వ్యాపారులకు, వ్యాపారవేత్తలకు పదే పదే పిలుపిచ్చారు. అభ్యర్థించారు.

యూపీఐని ప్రోత్సహించే ప్రయివేట్ పేమెంట్స్ కంపెనీతో సహా పలు వాణిజ్య ప్రకటనల్లో స్వయంగా ప్రధానే కనిపించారు. వాస్తవానికి, ఈ ప్రచారాన్ని పెద్ద నోట్ల రద్దుకు ఒక సమర్థనగా కూడా చూపించారని పొలిట్‌బ్యూరో

ఆ ప్రకటనలో పేర్కొంది. ఇప్పుడు సామాన్య పౌరులు కూడా చెల్లింపులు, లావాదేవీలకు దీన్నొక సాధనంగా స్వీకరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ మౌలిక సదుపాయంగా ఉన్న ఈ డిజిటల్ చెల్లింపులపై లావాదేవీల చార్జీలను విధించాలని ప్రతిపాదించడం ద్వారా ఒక ఆదాయ వనరుగా మార్చుకోవాలని ప్రభుత్వం కోరుకుంటోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. యూపీఐ ఎప్పటికీ ఉచితంగానే ఉంటుందంటూ ఇప్పటివరకు చెప్పకుంటూ వచ్చిన ప్రభుత్వం ఇప్పడిలా వ్యవహరించడం ప్రజా విశ్వాస ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. "ఈ చర్యనొక్కదాన్ని వేరుగా చేసి చూడలేం, గత దశాబ్ద కాలంగా, ప్రజలపై అనేక బ్యాంకింగ్ సంబంధిత చార్జీలను నెమ్మదిగా పెంచుతూ వచ్చారు. కనీస బ్యాలెన్స్‌లు కొనసాగించకపోతే పెనాల్టీలు విధించడం, నిర్దేశిత పరిమితులకు మించి ఏటీఎం లావాదేవీలు జరిపితే అధిక చార్జీలు మోపడం, డెబిట్ కార్డుల నిర్వహణా ఫీజులు, ఎస్ఎంఎస్ అలర్ట్ చార్జిలు ఇలా అనేకం ప్రజలపై మోపారు. ఇవన్నీ కలుపుకుంటే అత్యంత ముఖ్యమైన బ్యాంకింగ్ సేవలను పొందడం మరింత ఖరీదైనవిగా చేశాయి" అని పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది.

# సీజేపీ జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే



**న్యూఢిల్లీ :** ఇన్‌స్టాగ్రామ్ మీమ్స్‌తో ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), నీట్ అవకతవకలపై నిరసన గళమెత్తి.. కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్‌తో రోడ్డుపైకి వచ్చి ఉద్యమాన్ని నిర్వహించి విజయం సాధించింది. ఇప్పుడు సీజేపీ దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగానే 12 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరభ్ దాస్, నేషనల్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్‌గా అజింక్యా షిండే, కో ఇన్‌చార్జ్‌గా దీపక్ బలియన్, జాతీయ కార్యదర్శిగా ఆఫ్రీన్ నవాజ్, మీడియా ఇన్‌చార్జ్‌గా విజయ్ రెడ్డి మల్లంగి (తెలుగు వ్యక్తి), న్యాయ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా రత్నసింగ్, రీసెర్చ్ అండ్ పాలసీ ఇన్‌చార్జ్‌గా వైష్ణవి గౌర్,

టెక్నాలజీ ఇన్‌చార్జ్‌గా రోహన్ దేశ్‌పాండే, ఫైనాన్స్ ఇన్‌చార్జ్‌గా యోగేష్ ఇంగాలే నియామకం అయ్యారు. జోనల్ వారీగా నార్త్ జోన్ ఇన్‌చార్జ్‌గా దీపక్ బలియన్, దక్షిణ జోన్ ఇన్‌చార్జ్‌గా విజయ్ రెడ్డి మల్లంగి, తూర్పు, ఈశాన్య జోన్ ఇన్‌చార్జ్‌గా అంకిత్ భరద్వాజ్, పశ్చిమ జోన్ ఇన్‌చార్జ్‌గా యోగేష్ ఇంగలే నియామకం అయ్యారు. రాబోయే ఆరు నెలల్లో సీజేపీ దేశవ్యాప్తంగా రాష్ట్ర సమన్వయ కమిటీలతో పాటు లోక్‌సభ, నగర స్థాయి సమన్వయ విభాగాలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది.


# కీవ్‌పై రష్యా భీకర దాడులు



ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై మంగళవారం రాత్రి రష్యా సేనలు పెద్ద ఎత్తున క్షిపణి, డ్రోన్ దాడులు జరిపాయి. ఈ దాడులలో కనీసం 17 మంది మరణించగా 44 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు బుధవారం తెలిపారు. ఉక్రెయిన్ రాజధానిపై ఈ ఏడాది జరిగిన భీకర దాడులలో ఇది కూడా ఒకటి. ఈ దాడిలో పాతికకు పైగా బాలిస్టిక్, నౌకా విధ్వంసక క్షిపణులను, వందకు పైగా డ్రోన్లను రష్యా ప్రయోగించింది. రష్యా నుంచి దూసుకొచ్చిన బాలిస్టిక్ క్షిపణులలో దేనినీ అడ్డుకోలేకపోయామని, గగనతల రక్షణ వ్యవస్థల కొరతే దీనికి కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. ఈ వ్యవస్థలు అందుబాటులో ఉంటే ఇంత ప్రాణనష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. భాగస్వామ్య దేశాల నుంచి బాలిస్టిక్ నిరోధక వ్యవస్థల సరఫరాలో జరుగుతున్న జాప్యం కారణంగానే

జరుగుతోందని వివరించారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత మొదలైన దాడులలో కీవ్, దాని పరిసర ప్రాంతాలలో అనేక జనావాస భవనాలు, ఒక రైల్వే స్టేషన్, పలు గిడ్డంగులు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. అత్యవసర సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఈ దాడులలో ఉక్రెయిన్ వైమానిక దళం 24 బాలిస్టిక్ క్షిపణులు, నాలుగు నౌకా విధ్వంసక క్షిపణులు, 115 డ్రోన్లను ప్రయోగించింది. ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థలు 98 డ్రోన్లను అడ్డుకున్నాయి. అయితే బాలిస్టిక్ క్షిపణులను నిరోధించలేకపోయాయి. తమ దళాలు లాజిస్టిక్ హబ్‌లు, సరఫరా కేంద్రాలు, ఆయుధ నిల్వ స్థావరాలు, డ్రోన్ తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిందని రష్యా రక్షణ శాఖ తెలియజేసింది.

# మాపై దాడి చేస్తే గల్ఫ్ దేశాలపై భీకర దాడులే...!



అమెరికా తమపై తాజాగా దాడులు జరిపితే తాము తీవ్రంగా ప్రతీకార దాడులకు పాల్పడుతామని, గల్ఫ్ దేశాలపై భీకర దాడులు తప్పవని ఇరాన్ హెచ్చరించింది. గల్ఫ్ ప్రాంతం వ్యాప్తంగా కీలకమైన ఇంధన సదుపాయాలపై దాడులు చేస్తామని చెప్పింది. ఈ హెచ్చరిక ప్రతి ఒక్క గల్ఫ్ దేశానికీ ఉద్దేశించిందని పేర్కొంది. అమెరికాకు అత్యంత సన్నిహితమైన ప్రాంతీయ మిత్రదేశాలపై, అలాగే ఆమెరికా ఆస్తులపై దాడులు చేయడం ద్వారా అమెరికా సైనిక చర్యల వ్యయాన్ని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. ఇరాన్ ఇంధన నెట్‌వర్క్‌లపై, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామంటూ గతనెల 28న ట్రంప్ బెదిరించిన తర్వాత ఇరుపక్షాల మధ్య ఉన్నత స్థాయిలో దౌత్య సంప్రదింపులు జరిగాయి. ఆ నేపథ్యంలోనే తాజా హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి సౌదీ, టర్కీ, కతార్ విదేశాంగ మంత్రులతో మాట్లాడారు. అలాగే పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌తో కూడా మాట్లాడారు. ఈ అంశం సున్నితత్వం కారణంగా ఎవరూ బయటకు ఈ చర్చల వివరాలను వెల్లడించలేదు. కానీ ఆ చర్చల గురించి తెలిసిన ఇద్దరు సీనియర్ ఇరాన్ అధికారులు, గల్ఫ్ వర్గాలు, సీనియర్ ప్రాంతీయ దౌత్యవేత్త ఒకరు పై వివరాలు వెల్లడించారు. ఇరాన్‌పై అమెరికా దాడులు జరపకుండా చూసుకో వాల్సిన బాధ్యత గల్ఫ్ దేశాలదేనని అరగ్చి స్పష్టం చేశారు. ఆ మేరకు ట్రంప్‌ను ఒప్పించే విషయం చూసుకోవాలన్నారు. ఇరాన్‌పై ఏ రకమైన దాడి జరిగినా అమెరికా ఆస్తులపై, గల్ఫ్‌లోని ఇంధన సదుపాయాలపై దాడులు జరపక తప్పదని అరగ్చి హెచ్చరించారు. ఇప్పటివరకు ఏ సమావేశం, చర్చలు జరిగినా అరగ్చి తమ వైఖరిని స్పష్టం చేస్తూనే వచ్చారు. "తీవ్రంగా ప్రతిస్పందించడానికి మేం సిద్ధంగా వున్నాం. అయితే పశ్చిమాసియావ్యాప్తంగా ఉద్రిక్తతలు పెచ్చరిల్లడం, విధ్వంసం చోటు చేసుకోవడాన్ని నివారించాలంటే దౌత్యపరమైన పరిష్కారమే అత్యంత ఉత్తమమైన మార్గమని" కూడా ఆయన పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో సౌదీ యువరాజు ఫోన్‌లో మాట్లాడారు. సైనికచర్యలను నిలుపుచేసి, చర్చల పంథాను అనుసరించాలని కోరారు.

# డెమొక్రటిక్ సెనెట్ ప్రైమరీలో వామపక్ష వాది విజయం...

వామపక్ష వాది అయిన అబ్దుల్ ఎల్–సయాద్ అమెరికాలోని మిచిగాన్ డెమొక్రటిక్ సెనెట్ ప్రైమరీ ఎన్నికలలో గెలుపొందారు. ప్రజారోగ్య శాఖ మాజీ అధికారి అయిన సయాద్ తన ప్రత్యర్థి, మితవాద డెమొక్రటిక్ కాంగ్రెస్ సభ్యురాలు హేలీ స్టీవెన్స్‌పై విజయం సాధించారని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. సయాద్‌కు 7,42,017 ఓట్లు రాగా హేలీకి 7,27,091 ఓట్లు మాత్రమే లభించాయి. 1964లో సోనీ లిస్టన్‌పై అనూహ్య విజయం సాధించిన ప్రఖ్యాత బాక్సర్ మహమ్మద్ అలీ చేసిన 'మేము ప్రపంచాన్ని కదిలించాము' అనే వ్యాఖ్యను సయాద్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆయన నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలలో రిపబ్లికన్ అభ్యర్థి, దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్రుడు అయిన మైక్ రోజర్స్‌తో తలపడతారు. విజయం ఆయనను వరిస్తే అమెరికా సెనెట్‌లో అడుగు పెట్టే మొట్టమొదటి ముస్లిం అవుతారు. 'రాజకీయాల నుంచి డబ్బును దూరం చేసి దానితో మీ జేబు నింపే మెడికేర్ పథకాన్ని అమలు చేయడమే నా లక్ష్యం. ఇది ఓ మహోద్యమం' అని సయాద్ చెప్పారు. కాగా డెమొక్రటిక్ పార్టీ నామినేషన్‌ను గెలుచుకున్న సయాద్‌ను ఆయన ప్రత్యర్థి హేలీ స్టీవెన్స్ అభినందించారు.

# "అమిత్ షా జవాబ్ దేవ్" : ఎంపిల నిరసన




న్యూఢిల్లీ: జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో విద్యార్థులపై జరిగిన దాడి పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ?. ప్రతిపక్ష ఎంపీలంతా పార్లమెంటు ఎదుట ప్లకార్డులు పట్టుకొని వర్షంలో నిలబడి ఆందోళన చేపట్టారు. అమిత్‌షా కనపడటం లేదని పార్లమెంటు సమావేశాలకు ఎందుకు హాజరు కావడం లేదని ఎంపిలంతా ప్రశ్నించారు. "అమిత్ షా జవాబ్ దేవ్" అని ప్లకార్డులు పట్టుకొని నినదించారు. ఈ నిరసన సమయంలో భారీగా వర్షం కురుస్తున్నా వెనక్కి తగ్గలేదు. వానకు తడుస్తూనే నిరసన కొనసాగించారు.

కాగా ? ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు హాజరుకాకపోవడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. జూలై 20వ తేదీన న్యూఢిల్లీలో 'నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన విద్యార్థులపై పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు లాఠీఛార్జ్, పెల్లెట్ గన్లను ఉపయోగించాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. హోం శాఖ పరిధిలోని పోలీసుల చర్యలపై అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. దీనిపై బిజెపి సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ ?.

ప్రతిపక్షాలను విమర్శించారు. ప్రతిపక్షాల గందరగోళమే కారణమని వారంతా నిరంతర నిరసనలతో సభను సజావుగా సాగనివ్వడం లేదని, సభను నడవనిస్తే అమిత్ షా వచ్చి కచ్చితంగా సమాధానం ఇస్తారని అన్నారు. అమిత్ షా పార్లమెంట్‌కు దూరంగా లేరని, ఆయన రోజంతా పార్లమెంట్ హౌస్‌లోని తన ఛాంబర్ లోనే ఉంటూ అధికారిక విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

# వంటింటి ఔషధం పుదీనా!



గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలకు పుదీనా సహజ ఉపశమనాన్ని అందించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే మెంథాల్ జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు నోటి దుర్వాసనను తగ్గించడంలో, రోగనిరోధక శక్తికి మద్దతు ఇవ్వడంలో ఉపయోగపడుతుంది. పుదీనాను టీ, పుదీనా నీరు, చట్నీలు, సలాడ్ల రూపంలో తీసుకోవచ్చు. అయితే తీవ్రమైన జీర్ణ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. పుదీనా మన వంటగదిలో సులభంగా దొరికే సుగంధ మూలిక. ఇది ఆహారానికి ప్రత్యేక రుచిని, సువాసనను అందించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, ఒత్తిడి, తక్కువ శారీరక శ్రమ వంటి కారణాలతో గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో సమతుల్య ఆహారంలో భాగంగా పుదీనాను చేర్చుకోవడం కొంత ఉపశమనాన్ని అందించవచ్చు. అయితే ఇది ఏ వ్యాధికీ ప్రత్యక్ష ఔషధం కాదని గుర్తుంచుకోవాలి. పుదీనాలో ఉండే మెంథాల్ వంటి సహజ సమ్మేళనాలు జీర్ణవ్యవస్థ కండరాలను సడలించడంలో సహాయపడతాయి. దీంతో కొంతమందిలో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. భోజనం తర్వాత వేడి పుదీనా టీ లేదా పుదీనా నీటిని తీసుకోవడం జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. పుదీనా కొందరిలో కడుపు అసౌకర్యాన్ని తగ్గించవచ్చు. అయితే లేదా తీవ్రమైన యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఉన్నవారిలో గుండెల్లో మంటను పెంచే అవకాశం కూడా ఉంది. అందువల్ల అలాంటి వారు వైద్యుల సలహాతోనే పుదీనాను తీసుకోవాలి. పుదీనాలోని సహజ యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నోటిలో దుర్వాసనకు కారణమయ్యే కొన్ని సూక్ష్మజీవుల పెరుగుదలను తగ్గించడంలో సహాయపడతాయి. భోజనం అనంతరం కొన్ని తాజా పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా మౌత్ రిన్స్ ఉపయోగించడం వల్ల నోరు తాజాగా ఉంటుంది. పుదీనాలో విటమిన్ ం, విటమిన్ అ, ఐరన్, మాంగనీస్ వంటి పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడతాయి. క్రమం తప్పకుండా సమతుల్య ఆహారంలో భాగంగా పుదీనాను చేర్చుకోవడం రోగనిరోధక శక్తికి మద్దతునిస్తుంది.

# ఈ గింజలు తింటే కళ్లద్దాలు అవసరం లేదా?



ప్రస్తుత కాలంలో కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరగడంతో చిన్న వయస్సులోనే కంటి సమస్యలు ఎక్కువవుతున్నాయి. కంటి అలసట, మసక దృష్టి, కళ్ళు పొడిబారడం, డిజిటల్ ఐ స్ట్రెయిన్ వంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో సహజమైన పరిష్కారాల కోసం ప్రజలు వివిధ రకాల ఆహార పదార్థాలపై ఆసక్తి చూపుతున్నారు. కొన్ని రకాల ఆహారాలు తీసుకుంటే కళ్లద్దాలు అవసరం ఉండదు అనే నమ్మకం చాలామందిలో ఉంది. నిపుణుల ప్రకారం ఆరోగ్యకరమైన ఆహారం కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కానీ కళ్లద్దాల అవసరాన్ని పూర్తిగా తొలగిస్తుందని చెప్పడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. అయితే కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో అవిసె గింజలు, గుమ్మడి గింజలు వంటి పోషక పదార్థాలు ముఖ్యమైన పాత్ర పోషించవచ్చు. అవిసె గింజలు పోషకాలతో నిండిన ఆహార పదార్థాలు. వీటిలో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, విటమిన్ ఈ, లిగ్నాన్స్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

# చింతపండు తింటే ఆ రోగాలు మాయం..




మన భారతీయ వంటింట్లో పప్పు, చారు, పులుసులు చట్నీలలో రుచి కోసం, పులుపు కోసం చింతపండును ఉపయోగించడం శతాబ్దాలుగా వస్తున్న ఆచారం. చింతపండు పేరు వినగానే ఎవరికైనా నోరూరాల్సిందే. కేవలం వంటకాలకు రుచిని అందించడమే కాకుండా, మన ఆరోగ్యానికి మేలు చేసే అనేక రకాల పోషకాలు, విటమిన్లు ఖనిజాలు చింతపండులో పుష్కలంగా ఉన్నాయి. పూర్వకాలం నుండి దీనిని సాంప్రదాయ వైద్యంలో రకరకాల ఆరోగ్య సమస్యల నివారణకు ఒక సహజసిద్ధమైన ఔషధంగా వాడుతున్నారు. చింతపండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు శరీరాన్ని అనేక అనారోగ్యాల నుండి రక్షిస్తాయి. మరి పుల్లపుల్లని చింతపండును రోజూ తీసుకోవడం వల్ల మన శరీరానికి లభించే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో, ఏయే సమస్యలు ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం. జీర్ణ వ్యవస్థకు ప్రాణప్రదాత చింతపండులో పీచు పదార్థం (ఫైబర్) టార్టారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ పనితీరును వేగవంతం చేసి, తిన్న ఆహారం త్వరగా అరిగేలా తోడ్పడతాయి. మలబద్ధకం, కడుపు ఉబ్బరం గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి చింతపండు రసం లేదా రసం పులుసు అద్భుతమైన నివారణగా పనిచేస్తుంది. ఇది ప్రేగుల కదలికలను సులభతరం చేసి జీర్ణకోశాన్ని శుభ్రపరుస్తుంది. గుండె ఆరోగ్యం కొలెస్ట్రాల్ నియంత్రణ చింతపండులో ఫ్లేవనాయిడ్లు మరియు పాలిఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో ఉండే ఎల్‌డిఎల్ అనే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో లభించే పొటాషియం రక్తపోటును (బిపి) అదుపులో ఉంచడానికి దోహదపడుతుంది. దీనివల్ల రక్తనాళాల్లో పూడికలు ఏర్పడకుండా గుండె జబ్బులు స్ట్రోక్ వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ డయాబెటిస్ లేదా మధుమేహం ఉన్నవారికి చింతపండు ఎంతో మేలు చేస్తుంది. చింతపండు గింజలు గుజ్జులో ఉండే సహజసిద్ధమైన కాంపౌండ్లు శరీరంలో పిండి పదార్థాలను (కార్బోహైడ్రేట్లు) గ్లూకోజ్‌గా మారకుండా నిరోధించే ఎంజైమ్‌లను ఉత్తేజపరుస్తాయి. దీనివల్ల భోజనం చేసిన తర్వాత బ్లడ్ షుగర్ లెవెల్స్ హఠాత్తుగా పెరగకుండా అదుపులో ఉంటాయి. బరువు తగ్గడం ఇమ్యూనిటీ పెంపు బరువు తగ్గాలని చూస్తున్న వారికి చింతపండు ఒక మంచి ఆప్షన్. ఇందులో ఉండే హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ శరీరంలో కొవ్వును నిల్వ చేసే ఎంజైమ్‌ను అడ్డుకుంటుంది.

# కెఫీన్ ఎక్కువైతే ఆరోగ్యానికి ముప్పు....



కాఫీ.. ఉదయం నిద్ర లేవగానే చాలామందికి గుర్తొచ్చే మొదటి పానీయం. అలసటను పోగొట్టి, ఉత్సాహాన్ని పెంచే కాఫీకి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా నగరాల్లో ప్రతి వీధిలో కొత్త కొత్త కాఫీ షాపులు వెలుస్తుండటంతో యువత, ఐటీ ఉద్యోగులకు కాఫీ షాపులు ఇష్టమైన గమ్యస్థానాలుగా మారాయి. అయితే, చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కొన్ని ఆసుపత్రుల ఓపీడీలకు వస్తున్న రోగుల్లో అధిక కాఫీ వినియోగం కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారి సంఖ్య పెరుగుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. రోజుకు ఎక్కువ కాఫీ పెరగడం వంటి సమస్యలు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. సాంప్రదాయ ఫిల్టర్ కాఫీకి భిన్నంగా, ప్రస్తుతం కేఫ్‌లలో లభించే లాటే, కాపుచినో, కోల్డ్ కాఫీ వంటి పానీయాల్లో అదనపు చక్కెర, ఫ్లేవర్ సిరప్‌లు ఎక్కువగా ఉంటాయి.

# డార్క్ ప్యాటర్న్స్‌పై సీసీపీఏ కొరడా...




ఆన్‌లైన్ షాపింగ్‌లో వినియోగదారులను తప్పుదోవ పట్టించే 'డార్క్ ప్యాటర్న్స్'పై కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) కఠిన చర్యలు ప్రారంభించింది. ఇండిగో, జెప్టో, ఫస్ట్‌క్రై, ఫిజిక్స్ వాలా, బుక్‌మైషో, స్పైస్‌జెట్, ఫార్మాఈజీ, మెకాఫీ, అనుజ్ జిందాల్ అకాడమీ సహా తొమ్మిది డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తం సుమారు

రూ.20 లక్షల జరిమానాలు విధించింది. వినియోగదారుల స్పష్టమైన అనుమతి లేకుండా కార్ట్‌లో మెంబర్‌షిప్‌లు లేదా విరాళాలు చేర్చడం, ఆఖరి స్టేజ్‌లో అదనపు ఛార్జీలు చూపించడం, భావోద్వేగపూరిత సందేశాలతో కొనుగోలుదారులను ఒప్పించడం, కౌంట్‌డౌన్ టైమర్లతో తప్పుడు అత్యవసర పరిస్థితి సృష్టించడం వంటి పద్ధతులను సీసీపీఏ 'డార్క్ ప్యాటర్న్స్'గా గుర్తించింది. 2023లో తీసుకొచ్చిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది.

ఈ-కామర్స్ సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌లను స్వయంగా ఆడిట్ చేసి ఇలాంటి పద్ధతులను తొలగించాలని కూడా సీసీపీఏ ఆదేశించింది. ఈ చర్యల్లో జెప్టోకు రూ.7 లక్షలు, ఫిజిక్స్ వాలాకు రూ.5 లక్షలు, అనుజ్ జిందాల్‌కు రూ.3 లక్షలు, ఫస్ట్‌క్రైకు రూ.2 లక్షలు, ఫార్మాఈజీ, మెకాఫీ, స్పైస్‌జెట్‌లకు చెరో రూ.1 లక్ష జరిమానా విధించారు. ఇండిగో తన యాప్‌లో 'లేదు... నేను రిస్క్ తీసుకుంటాను' వంటి వినియోగదారుడిపై ఒత్తిడి తెచ్చే సందేశాన్ని తొలగించి, సరైన ఆప్షన్ కనిపించేలా మార్చింది. బుక్‌మైషో కూడా ముందే సెలెక్ట్ చేసిన డొనేట్ ఆప్షన్‌ను తొలగించింది. డేటమ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, డార్క్ ప్యాటర్న్స్ కారణంగా దేశీయ ఆన్‌లైన్ యూజర్లు ఏటా రూ.25,000?28,000 కోట్ల వరకు అదనపు ఖర్చు భరిస్తున్నారు. దేశంలోని 30.4 కోట్ల ఆన్‌లైన్ కొనుగోలుదారుల్లో 88 శాతం మంది ఈ పద్ధతుల ప్రభావానికి గురవుతున్నారని, కనిపించని ఛార్జీలు, డ్రిప్ ప్రైసింగ్, బలవంతపు సబ్‌స్క్రిప్షన్లు డిజిటల్ మార్కెట్‌పై వినియోగదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని నివేదిక హెచ్చరించింది.

# ఏఐ రేసులో మైక్రోసాఫ్ట్ దూకుడు....

భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న ఏఐ, క్లౌడ్ మార్కెట్‌పై మైక్రోసాఫ్ట్ మరింత దూకుడు పెంచింది. కంపెనీ గురువారం హైదరాబాద్‌లో దేశంలోనే తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ప్రారంభించింది. 'ఇండియా సౌత్ సెంట్రల్' పేరుతో ప్రారంభమైన ఈ సెంటర్‌తో భారత్‌లో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ రీజియన్‌ల సంఖ్య నాలుగుకు చేరింది. ఇప్పటికే పూణే, చెన్నై, ముంబైలో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్, ఈ విస్తరణతో దేశంలో అతిపెద్ద క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్‌గా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అదానీ గ్రూప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించే తొలి సంస్థలుగా నిలిచాయి. భారత్‌లో ఏఐ, క్లౌడ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కంపెనీ ఇప్పటికే సుమారు 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ బిజినెస్ అజూర్ భారత్‌లో గత రెండేళ్లుగా రెండంకెల ఆదాయ వృద్ధిని నమోదు చేస్తోందని కంపెనీ వెల్లడించింది. ముఖేష్ అంబానీకి చెందిన జియోతో కలిసి మరో రెండు డేటా సెంటర్లను కూడా నిర్వహిస్తున్నాం. ఏఐ సేవలు వేగంగా, భద్రంగా అందాలంటే డేటా వినియోగదారులకు దగ్గరగా ఉండే మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ పేర్కొన్నారు.




# పాత బంగారంపై జ్యువెలర్లకు 1 శాతం కమిషన్?



భారతీయ ఆభరణాల వ్యాపారులకు (జ్యువెలర్లకు) త్వరలో కొత్త ఆదాయ మార్గం తెరుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన సవరించిన గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ (జీఎంఎస్) ప్రతిపాదన ప్రకారం, వినియోగదారుల నుంచి సేకరించిన పాత బంగారాన్ని రిఫైనర్లకు అప్పగించే ప్రతి లావాదేవీపై జ్యువెలర్లకు 0.75 శాతం నుంచి 1 శాతం వరకు ప్రోత్సాహకం ఇవ్వాలని సూచించింది. సేకరించిన మొత్తం బంగారం విలువపై ఈ కమిషన్ చెల్లిస్తే, జ్యువెలర్లు ఈ పథకాన్ని చురుకుగా ప్రచారం చేస్తారని ఐబీజేఏ అధ్యక్షుడు పృథ్వీరాజ్ కొఠారి తెలిపారు. ప్రస్తుతం భారతీయ కుటుంబాల వద్ద వినియోగంలో లేకుండా ఉన్న సుమారు 30,000 టన్నుల బంగారాన్ని ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడమే ఈ ప్రతిపాదన ప్రధాన లక్ష్యం. దీంతో బంగారం దిగుమతులపై దేశం ఆధారపడటం తగ్గడమే కాకుండా, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో విజయం సాధించని జీఎంఎస్‌కు కూడా కొత్త ఊపు లభిస్తుందని పరిశ్రమ భావిస్తోంది. ఈ కొత్త మోడల్‌లో బ్యాంకులు కేవలం డిపాజిట్లను నిర్వహిస్తే, బంగారం సేకరణ, వినియోగదారులతో సంబంధాలు, అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను జ్యువెలర్లు చేపడతారు. గతంలో బ్యాంకుల వద్ద తగిన సిబ్బంది, విస్తృత నెట్‌వర్క్ లేకపోవడం వల్ల పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని ఐబీజేఏ చెబుతోంది. సెన్కో గోల్డ్ అండ్ డైమండ్స్ సీఈఓ సువంకర్ సేన్ మాట్లాడుతూ, ఈ విధానం జ్యువెలర్లకు వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, షోరూమ్‌లకు వచ్చే వారి సంఖ్యను కూడా పెంచుతుంది. పండుగ సీజన్‌కు ముందే ఈ ప్రతిపాదనకు రూపురేఖలు ఖరారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, రాజకీయ చర్చలు, విధానపరమైన ప్రక్రియల కారణంగా అమలులో కొంత జాప్యం ఉండొచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌లో జ్యువెలర్ల పాత్ర తొలిసారి కీలకంగా మారనుంది.

# ఎల్ఐసి వాటాల విక్రయంలో గోప్యత




డిజిన్వెస్ట్‌మెంట్ పారదర్శకతకు పాతర..!

దేశీయ జీవిత బీమా రంగానికి మూలస్తంభంగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) వాటాల విక్రయాల్లో మోడీ సర్కార్ పారదర్శకతకు పాతర వేసిందని స్పష్టమవుతోంది. ప్రభుత్వ రంగ ఈ బీమా కంపెనీలో 6.5 శాతం విలువ చేసే వాటాలను మార్కెట్ శక్తులకు ఉన్నపలంగా అమ్మేసింది. పెట్టుబడిదారులకు 10 శాతం పైగా డిస్కౌంట్‌తో చౌకగా అమ్మేశారు. ఆగస్టు 3న ఎల్ఐసి షేర్ ధర రూ.424.40 వద్ద ముగిసింది. కాగా ఒఎఫ్ఎస్‌లో ఆగస్టు 4 నుంచి ఒక్కో షేర్ ధరను 11.10 శాతం తక్కువతో రూ.382గా దీపమ్ నిర్ణయించింది. దీంతో పెట్టుబడిదారులకు చౌకగా వాటాలు లభించినట్లయ్యింది. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం.. ఈ లావాదేవీ సమయాన్ని అత్యంత రహస్యంగా ఉంచిన దీపమ్ అధికారులు, కొంతమంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు కూడా చివరి నిమిషంలోనే సమాచారం అందించారు. ఒక బ్యాంకర్‌ను కారణం చెప్పకుండా ఢిల్లీలోని దీపమ్ కార్యాలయానికి పిలిపించి అక్కడికి వెళ్లిన తర్వాతే అదే సాయంత్రం ఎల్ఐసి వాటాల విక్రయం ప్రారంభమవుతుందని తెలియజేసి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ సిద్ధం చేయాలని ఆదేశించింది. ప్రభుత్వంలోని చిన్న కోర్ టీంకు మాత్రమే ముందుగా పూర్తి సమాచారం ఉండగా.. మిగిలిన సలహాదారులకు మార్కెట్ ముగిసిన తర్వాత వివరాలు అందించారు.

ఈ లావాదేవీ సమయాన్ని అత్యంత రహస్యంగా ఉంచిన దీపమ్ అధికారులు, కొంతమంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు కూడా చివరి నిమిషంలోనే సమాచారం అందించారు. ఈ వాటాల విక్రయ ప్రక్రియ, ధర నిర్ణయంలో అనుసరించిన గోప్యతపై పెట్టుబడిదారులు, ఆర్థిక విశ్లేషకుల నుంచి తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతోన్నాయి. ఈ వాటాల ఉపసంహరణ బాధ్యతను పర్యవేక్షిస్తున్న దీపమ్ వ్యవహారశైలి ఇప్పుడు విమర్శలకు కేంద్రబిందువుగా మారింది.

వాటాల అమ్మకం నిర్ణయంలో తగిన పారదర్శకత పాటించలేదనే ఆరోపణలు వస్తున్నాయి.

ఈ లావాదేవీ సమయాన్ని అత్యంత రహస్యంగా ఉంచిన దీపమ్ అధికారులు, కొంతమంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు కూడా చివరి నిమిషంలోనే సమాచారం అందించారు.


ఎల్ఐసి షేరు ఫ్లోర్ ప్రైస్‌ను మార్కెట్ ధర కంటే రెండంకెల డిస్కౌంట్‌తో రూ.382గా నిర్ణయించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మొదట 2.5 శాతం వాటాలను మాత్రమే విక్రయానికి ఉంచిన ప్రభుత్వం, సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ డిమాండ్ రావడంతో గ్రీన్‌షూ ఆప్షన్ ద్వారా అదనంగా 4 శాతం వాటాలను విక్రయించి మొత్తం 6.5 శాతం వాటాలను అమ్మేసింది. తొలుత రెండు రోజులు అనుకున్న ఒఎఫ్ఎస్‌ను మరో రోజు పొడిగించి అనుహ్యంగా వాటాలను విక్రయించడం గమనార్హం.

# ఏఐతో కార్పొరేట్ ఉద్యోగాలు తగ్గొచ్చు



ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నందన్ నీలేకని దేశంలో ఉద్యోగాల భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న కాలంలో భారీ కార్పొరేట్ కంపెనీలు కాకుండా లక్షలాది చిన్న వ్యాపారాలే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తాయని ఆయన అన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పెద్ద సంస్థల్లో ఉద్యోగాలు నిర్దిష్ట పనులకే పరిమితమై ఉండటంతో ఏఐ ద్వారా వాటిని ఆటోమేట్ చేయడం సులభమవుతుందని, ఫలితంగా అలాంటి కంపెనీలు నికరంగా ఉద్యోగాలను తగ్గించే పరిస్థితి రావచ్చని చెప్పారు. మరోవైపు చిన్న వ్యాపారాల్లో ఒకే ఉద్యోగి అనేక బాధ్యతలు నిర్వహించడం వల్ల ఏఐ ప్రభావం తక్కువగా ఉంటుందని, భవిష్యత్తులో ఉపాధి వృద్ధికి అవే ప్రధాన కేంద్రాలవుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం చిన్న వ్యాపారాలకు నిబంధనలను సరళీకరించడం, లోన్ యాక్సెస్ పెంచడం, మార్కెట్లను సులభంగా చేరుకునే అవకాశాలు కల్పించడం, ఏఐ ఆధారిత వ్యాపార సాధనాలను అందుబాటులోకి తేవడం అవసరమని సూచించారు. అకౌంట్ అగ్రిగేటర్ ఫ్రేమ్‌వర్క్ రుణాల లభ్యతను మెరుగుపరుస్తుందని, ఓఎన్‌డీసీ వంటి ప్లాట్‌ఫామ్స్ చిన్న సంస్థలకు దేశవ్యాప్తంగా మార్కెట్లు తెరుస్తాయని చెప్పారు. ఏఐ విషయంలో భారత్ చిప్స్, డేటా సెంటర్లు లేదా పెద్ద లాంగ్వేజ్ మోడల్స్ తయారీలో పోటీ పడటంకంటే, విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించే వినియోగాలపై దృష్టి పెట్టాలని నీలేకని అన్నారు. భారతీయ భాషలు, వాయిస్ ఆధారిత ఇంటర్‌ఫేస్‌ల ద్వారా ఏఐని అందుబాటులోకి తీసుకొస్తే కోట్లాది మందికి జ్ఞానం, సేవలు మరింత సులభంగా చేరుతాయని చెప్పారు. దీనివల్ల భారత్ ప్రపంచంలోనే 'ఏఐ యూజ్ కేస్ క్యాపిటల్ 'గా ఎదిగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పెద్ద సంస్థల్లో ఉద్యోగాలు నిర్దిష్ట పనులకే పరిమితమై ఉండటంతో ఏఐ ద్వారా వాటిని ఆటోమేట్ చేయడం సులభమవుతుందని, ఫలితంగా అలాంటి కంపెనీలు నికరంగా ఉద్యోగాలను తగ్గించే పరిస్థితి రావచ్చని చెప్పారు. మరోవైపు చిన్న వ్యాపారాల్లో ఒకే ఉద్యోగి అనేక బాధ్యతలు నిర్వహించడం వల్ల ఏఐ ప్రభావం తక్కువగా ఉంటుందని, భవిష్యత్తులో ఉపాధి వృద్ధికి అవే ప్రధాన కేంద్రాలవుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం చిన్న వ్యాపారాలకు నిబంధనలను సరళీకరించడం, లోన్ యాక్సెస్ పెంచడం, మార్కెట్లను సులభంగా చేరుకునే అవకాశాలు కల్పించడం, ఏఐ ఆధారిత వ్యాపార సాధనాలను అందుబాటులోకి తేవడం అవసరమని సూచించారు. ఉద్యోగాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పెన్షన్, బీమా, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు, విద్యా అర్హత పత్రాలు ఉద్యోగి ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లేలా పోర్టబుల్ వ్యవస్థను రూపొందించాలని సూచించారు. యువ జనాభా సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలంటే నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, పారిశ్రామిక అవకాశాలు, కొత్త ఉద్యోగాల సృష్టిపై భారత్ ఒకేసారి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# యుపిఐ లావాదేవీల్లో సరికొత్త రికార్డు




న్యూఢిల్లీ : దేశంలో యుపిఐ లావాదేవీల జోరు కొనసాగుతూ... తాజాగా అది సరికొత్త రికార్డును సృష్టించింది. జులైలో రూ.29.88లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి.

ఈ మేరకు శనివరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. గతేడాది ఇదే నెలతో పోల్చితే 22శాతం అదనంగా లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పిసిఐ వెల్లడించింది. అయితే విలువ పరంగా అది 19శాతంగా తెలిపింది

జులైలో రోజుకు సగటుగా 96వేల కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలిపింది. దేశంలో పట్టణాలు, నగరాల్లోనే కాకుండా గ్రామీణ స్థాయిలోకి సైతం యుపిఐ లావాదేవీలు చొచ్చుకు పోవడం వల్లే ఇది సాధ్యమైందని పేమెంట్స్ కార్పొరేషన్ ప్రకటనలో పేర్కొంది. రీఛార్జ్‌ల కోసం కూడా ప్రజలు డిజిటల్ లావాదేవీలనే ఉపయోగిస్తున్నారని వివరించింది.

# ఏటీఎఫ్‌లో ఇథనాల్ కలపడం లేదు...



ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)లో ఇథనాల్ కలపాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ఆయన పూర్తిగా ఖండించారు. ఏటీఎఫ్‌లో ఇథనాల్ కలపాలని ప్రభుత్వం యోచిస్తోందన్న ప్రచారం అవాస్తవమని, అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. విమానయాన భద్రతకు సంబంధించిన తప్పుడు సమాచారం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తుందని, ప్రయాణికుల భద్రతే కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదానికి కారణమైన అంశంపై వివరణ ఇస్తూ,

ఇథనాల్, సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ (ఎస్ఏఎఫ్) రెండూ పూర్తిగా వేర్వేరు ఇంధనాలని మంత్రి వివరించారు. ఎస్ఏఎఫ్ అనేది అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏఓ) గుర్తించిన, ప్రపంచవ్యాప్తంగా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ధ్రువీకరించబడిన విమాన ఇంధనమని తెలిపారు. ఇది కఠినమైన పరీక్షల తర్వాతే వినియోగంలోకి వస్తుందని, కాబట్టి ఎస్ఏఎఫ్‌ను ఇథనాల్‌తో పోల్చడం సరైంది కాదన్నారు. విమానయాన రంగంలో వాస్తవాల ఆధారంగా మాత్రమే చర్చ జరగాలని, భద్రతపై తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన వెల్లడించారు.

# ఏబీవీకి ఏమైంది..?



**విజయవాడ:** రాజకీయాల్లో శత్రువుకి శత్రువు మిత్రుడు కావడం ఎంత సహజమో, ఐడియాలజీ లేదా స్వప్రయోజనాల విషయంలో విభేదాలు వస్తే నిన్నటి మిత్రుడే నేడు తీవ్ర విమర్శకుడిగా మారడం కూడా అంతే సహజం. మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జరుగుతున్న చర్చ సరిగ్గా ఈ సమీకరణాల చుట్టూనే తిరుగుతోంది. వైఎస్సార్సీపీ హయాంలో కక్షసాధింపు చర్యలకు గురయ్యారనే సానుభూతితో, ఆయనకు అండగా నిలిచిన టీడీపీ శ్రేణులు.. నేడు ఆయన మారుతున్న వైఖరిని చూసి తీవ్రగ్భ్రాంతికి గురవుతున్నాయి ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌కు గురై, తీవ్ర కేసులను ఎదుర్కొన్న సమయంలో టీడీపీ శ్రేణులు, మీడియా ఆయనను ఒక బాధితుడిగా ' భావించి పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచాయి. ప్రభుత్వ యంత్రాంగం ఆయనపై చూపిన కఠిన వైఖరిని తప్పుబడుతూ ఆయనకు సుదీర్ఘ పోరాటంలో అండగా నిలిచాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనపై ఉన్న సీఐడీ కేసులు, విచారణలను పక్కనబెట్టి, ఆయన వివాదాలకు ముగింపు పలికి క్లీన్ చిట్ లభించేలా చట్టబద్ధమైన ఊరట నిచ్చింది. అయితే, ఆ తర్వాత ఏబీ వెంకటేశ్వరరావు అనుసరిస్తున్న తీరు, ఆయన మాటల శైలి టీడీపీ క్యాడర్‌కు తీవ్ర మింగుడుపడటం లేదు. ఇటీవలి కాలంలో ఆయన ప్రభుత్వ ప్రాజెక్టులు, పాలనాపరమైన నిర్ణయాలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తుండటం చర్చనీయాంశమైంది. రాయలసీమ ప్రాజెక్టులైన కడప స్టీల్ ప్లాంట్‌పై స్పందిస్తూ.. అది కేవలం ఒక రోలింగ్ మిల్ మాత్రమేనని, సమగ్ర స్టీల్ ప్లాంట్ కాదంటూ ప్రెస్ మీట్లు పెట్టి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. గతంలో ఆయనను తీవ్రంగా వేధించిన, ట్రోల్ చేసిన వైఎస్సార్సీపీ సానుభూతి మీడియా ఛానెళ్లకు, యూట్యూబ్ వేదికలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇస్తూ, కూటమి ప్రభుత్వ నిర్ణయాలను తప్పుపట్టడం

ద్వారా ఆయన పూర్తిగా ప్రత్యర్థి ఫోల్డ్‌లోకి వెళ్లిపోయార నే భావన వ్యక్తమవుతోంది. వ్యక్తిగత అజెండాలు లేదా ప్రభుత్వంపై పెంచుకున్న తీవ్రమైన అసంతృప్తి వల్ల విచక్షణ కోల్పోయి, లేనిపోని అంశాలపై విమర్శలు చేస్తున్నారనే విమర్శలు ఆయనపై వస్తున్నా యి. గతంలో ఆయన పడిన కష్టాలకు మద్దతుగా నిలిచి, ఆయనను నెత్తిన పెట్టుకున్న టీడీపీక్యాడర్ ఇప్పుడు ఇలాంటి వ్యక్తినా మనం సమర్థించింది అని తీవ్ర అసంతృప్తితో ఉంది. ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా చట్టబద్ధమైన హక్కుల కోసం పోరాడటానికి, రాజకీయ ప్రయోజనాల కోసం మారే వైఖరికి మధ్య ఉన్న సన్నని గీత దాటడం వల్ల ఏబీ వెంకటేశ్వరరావు తన సొంత విశ్వసనీయతను దెబ్బతీసుకున్నారు

# పాపం గోరంట్ల..?!



**అనంతపురం,** : పోలీస్ ఖాకీ డ్రెస్ వదిలి, ఎంపీ గిరీ అనుభవించి ఒక వెలుగు వెలిగిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ రాజకీయ జీవితం ప్రస్తుతం అత్యంత దిగువ స్థాయికి పడిపోయింది. 2019లో వైఎస్సార్సీపీ తరఫున పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆయన, పదవీకాలంలో వివాదాలతో వార్తల్లో నిలిచారు. 2024 ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించిన పార్టీ అధిష్ఠానం, ఆ తర్వాత ఏదో పేరుకే అన్నట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి పదవి కట్టబెట్టింది. అయితే, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా.. పార్టీ తాడేపల్లి ఆఫీసు ఆవరణలో కూడా ఆయనకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదన్నది ఓపెన్ సీక్రెట్. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గోరంట్ల మాధవ్‌కు అసలు ఒక్క నియోజకవర్గ బాధ్యత కూడా లేదు. పార్టీ హైకమాండ్ ఆయనకు జిల్లాలో ఏ అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఇన్‌చార్జ్ పదవినీ అప్పగించలేదు. అధికార ప్రతినిధిగా కనీసం తాడేపల్లిలో ప్రెస్ మీట్లు పెట్టి పార్టీ వాయిస్ వినిపించే అవకాశం కూడా సక్రమంగా దక్కడం లేదనే చర్చ నడుస్తోంది. దీంతో తాను ఇంకా రాజకీయాల్లో ఉనికిలోనే ఉన్నానని ప్రపంచానికి చెప్పుకోవడానికి మాజీ ఎంపీ పడరాని పాట్లు పడుతున్నారు. జిల్లాలో ఎక్కడో ఒకచోట ధర్నా జరుగుతోందంటే చాలు.. పిలవకపోయినా వెళ్లి ప్రత్యక్షమైపోవడం ఆయనకు అలవాటుగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల రాప్తాడు నుంచి మొదలుకుని ఉరవకొండలో విశ్వేశ్వరరెడ్డి తలపెట్టిన నిరసనల వరకు, పార్టీ ఎక్కడ రోడ్డెక్కినా మాజీ ఎంపీ హడావుడిగానే చేరుకుంటున్నారు. ధర్నాల దగ్గర పోలీసులు అడ్డుకుంటే వారితో వాగ్వాదానికి దిగడం, బలవంతపు అరెస్టులు కావడం, ఆ క్రమంలో కొత్త కొత్త కేసులు మూటగట్టుకోవడం ఆయనకు నిత్యకృత్యంగా మారింది. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించడానికే ఈ రకమైన ఓవర్ ఆక్షన్ చేస్తున్నారని, ఈ హడావుడి వల్ల ఎలాంటి రాజకీయ లబ్ధి కలగపోగా పోలీసు కేసులు, కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తోంది. గతంలో గౌరవప్రదమైన సీఐ ఉద్యోగాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చిన గోరంట్ల మాధవ్, ఇప్పుడు ఇటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోస్టు లేక, అటు పార్టీ అధినేత జగన్ ఆశీస్సులు దక్కక తీవ్ర రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. ఆవేశంగా మాట్లాడటం, ప్రతిదానికీ హైడ్రామా సృష్టించడం తప్పితే సొంతంగా కేడర్‌ను లేదా నియోజకవర్గంలో పట్టును పెంపొందించుకోవడంలో ఆయన విఫలమయ్యారనేది సొంత పార్టీ నేతల భావన. రేపోమాపోఆయన తనను పార్టీ హైకమాండ్ వాడుకుని వదిలేసిందని.. బోరుగడ్డలాగా ధర్నా చేసినా ఆశ్చర్యం లేదన్న భావన వినిపిస్తోంది.

# విశాఖలో ఫుడ్ బ్యాంకులు!

విశాఖపట్టణం, : విశాఖపట్నంలో పోలీసులు కమ్యూనిటీ ఫ్రిజ్‌లు ఏర్పాటు చేశారు. హంగర్ ఫ్రీ వైజాగ్ పేరుతో నగరంలో న ఈ ఫుడ్ బ్యాంకులు ప్రారంభిస్తున్నారు. విశాఖ నగర సీపీ శంఖబ్రతబాగ్చి ఆలోచనతో నగరంలోని ఐదుచోట్ల ఈ ఫ్రిజ్‌లు ఏర్పాటు చేశారు. హోటల్స్, కేటరింగ్ నిర్వాహకుల సాయంతో వీటిని నిర్వహిస్తారు. అలాగే ఎవరైనా ఆహారం తీసుకొచ్చి ఫ్రిజ్‌లో పెట్టొచ్చు. ఈ ఫుడ్ ఫ్రీ.. ఎవరైనా తినొచ్చు. నగరంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో హంగర్ ఫ్రీ వైజాగ్ పేరుతో కమ్యూనిటీ ఫ్రిజ్‌లకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నెల 15న నగరంలో ఐదుచోట్ల ఫ్రిజ్‌లతో ఈ ఫుడ్ బ్యాంకుల్ని ప్రారంభించబోతున్నారు. నగరంలోని హోటల్స్, కేటరింగ్ నిర్వాహకులుతో పాటుగా ఎవరైనా ప్రత్యేక సందర్భాల్లో ఫుడ్ డొనేట్ చేసేందుకు ముందుకు వచ్చేవారి సహకారంతో వీటిని నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి ఐదుచోట్లు ప్రారంభిస్తున్నా.. రాబోయే రోజుల్లో నగరంలో మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ నెల 15న నగరంలోని రైల్వే స్టేషన్, జగదాంబ జంక్షన్, ద్వారకానగర్ బస్‌స్టేషన్, మద్దిలపాలెం, గాజువాక ప్రాంతాల్లో ప్రారంభిస్తున్నారు. ఈ ఐదుచోట్ల ప్రత్యేకంగా ఒక షెడ్ ఏర్పాటు చేసి.. అక్కడ ఓ రిఫ్రిజిరేటర్‌ను అందుబాటులో ఉంచుతారు. అక్కడ నాణ్యమైన, తాజా ఆహారాన్ని అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేశారు. ప్రతిరోజూ హోటల్స్, కేటరింగ్ నిర్వాహకుల సాయంతో మూడు పూటలా ఆహారాన్ని అక్కడ ఉంచుతారు. ఆయా ప్రాంతాల్లో ఇలా ఫుడ్ బ్యాంకులకు ఆహారం అందించేవారిని గుర్తించారు. ఒకవేళ ఎవరైనా బర్త్ డే, పెళ్లిరోజు, ఇతర ముఖ్యమైన సందర్భాల్లో ఫుడ్ పంపిణీ చేయాలనుకుంటే.. ఫుడ్‌బ్యాంక్ ద్వారా అవసరమైన వారికి అందజేస్తారు. మిగిలిపోయిన, పాడైపోయిన, సగం తినేసి వదిలేసిన ఆహారాన్ని తీసుకురావద్దని బోర్డులు ఏర్పాటు చేస్తారు. ఈ ఫుడ్‌బ్యాంకులకు సంబంధించిన పర్యవేక్షణ బాధ్యతల్ని స్థానికంగా ఉండే కంట్రోల్ రూమ్ సీఐలకు సీపీ అప్పగించారు. ఒకవేళ ఎవరైనా ఫుడ్ బ్యాంకుకు ఆహారం అందజేయాలి అనుకుంటే స్థానికంగా ఉండే పోలీసుల్ని, ప్రత్యేకంగా ఒక మొబైల్ నంబర్ కేటాయించి ఫుడ్ బ్యాంకుల దగ్గర బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో ఆకలితో ఇబ్బందిపడేవారికి ఈ ఫుడ్ బ్యాంకులు ఎంతో ఉపయోగంగా ఉంటాయని భావిస్తున్నారు. అందుకే ఈ హంగర్ ఫ్రీ వైజాగ్ పేరుతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విశాఖపట్నం సీపీ శంఖబ్రతబాగ్చి ఆలోచనపై విశాఖవాసులు ప్రశంసలు కురిపిస్తు?న్నారు.

# పెద్దిరెడ్డి మళ్లీ యాక్టివ్...

**తిరుపతి,** : మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి యాక్టివ్ అయ్యారు. తాజాగా ఆయన అనంతపురం జిల్లాలో నిర్వహించిన డీఎస్సీ-2025 వ్యతిరేక నిరసనల్లో పాల్గొనేందుకు వెళ్లారు. అయితే.. పోలీసులు ఆయనను మధ్యలోనే అడ్డుకున్నారు. ఈ పరిణామం సీమ వైసీపీలో కొంత జోష్ నింపిందన్న వాదన వినిపిస్తోంది. గత రెండు సంవత్సరాలుగా.. పార్టీ పరంగా ఉద్యమాలు చేపట్టినా.. పెద్దిరెడ్డి పెద్దగా యాక్టివ్ కాలేదు. కుటుంబంపై నమోదైన కేసులు ఆయనను ఇబ్బందికి గురి చేశాయన్న వాదన ఉంది ముఖ్యంగా భూములు, మద్యం, అటవీ భూమిని ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారన్న కేసులు కూడా నమోదయ్యాయి. అయితే.. వాటిపై పార్టీ పరంగా ఆయనకు మద్దతు లభించలేదు. దీంతో పెద్దిరెడ్డి కినుక వహించారని.. పార్టీలో కూడా అన్యమనస్కంగా ఆయన ఉంటున్నారన్నది కొన్నాళ్ల కిందటే చర్చకు వచ్చింది. అయితే.. తాజాగా .. పెద్ది రెడ్డి మనసు మార్చుకున్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోవడం.. నియోజకవర్గంలో కూడా కేడర్ బల హీన పడుతుండడం, నాయకుల మధ్య సమన్వయం సమస్యగా మారుతున్న నేపథ్యంలో ఉద్యమాలకు హాజర య్యారన్న టాక్ వినిపిస్తోంది. పెద్దిరెడ్డి ఇప్పటి వరకు కేవలం ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాలకు మాత్రమే పరిమితం అయ్యారు. గతంలో చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంపైనే ఎక్కువగా దృష్టి పెట్టారు. గత 2024 ఎన్నికల్లో చంద్రబాబును ఓడించాలని నిర్ణయించారు. కానీ, ఈ తరహా రాజకీయాలు పనిచేయలేదు. దీంతో గత ఎన్నికల తర్వాత నుంచి పెద్దిరెడ్డి మౌనంగా ఉండిపోయారు. ఒకవైపు మదనపల్లి ఫైల్స్ తగలబడడం, మద్యం కేసు వెంటాడడం, భూముల వ్యవహారంతో తీరికలేకుండా పోయింది. మరోవైపు మరిన్ని కేసులు నమోదవుతాయన్న బెంగ కూడా ఆయనను వెంటాడింది. ఈ పరిణామాల క్రమంలో మౌనంగా ఉన్న పెద్దిరెడ్డి.. తాజాగా యాక్టివ్ కావడం కొంత మేరకు సీమలో వైసీపీకి కలిసి వస్తుందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. అయితే.. పూర్తిస్థాయిలో ఇది కొనసాగుతుందా? లేదా? అనేది చూడాలి. కేవలం తాడిపత్రి వరకే పెద్దిరెడ్డి రాజకీయంగా పరిమితం అవుతారా? అనేది కూడా సందేహంగా మారింది. అయితే.. ఇది కొంత మేరకు సానుకూల పరిణామాలను అందిస్తున్నదన్న సంకేతాలు కూడా ఉన్నాయి. సీమలో పెద్ది రెడ్డి వంటి సీనియర్ యాక్టివ్ కావాలని కోరుకునే వారికి మాత్రం తాజా పరిణామం కొంత మేరకు సంతృప్తిని ఇచ్చిందని అంటున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్ద కాలంగా లక్షలాది కుటుంబాలను కుంగదీస్తున్న అతిపెద్ద ఆర్థిక కుంభకోణం అగ్రిగోల్డ్. తమ కష్టార్జితాన్ని దాచుకుని మునిగిపోయిన చిన్న తరహా డిపాజిటర్లకు రాబోయే ఆరు నెలల్లో డబ్బులు చెల్లించడమే లక్ష్యంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసి, ప్రత్యేక కోర్టుల ద్వారా వేగవంతం చేయడంతో ఈ సుదీర్ఘ పోరాటానికి ఒక ముగింపు లభిస్తుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. అగ్రిగోల్డ్ గ్రూప్ ఆఫ్ కంపెనీలు రియల్ ఎస్టేట్ ప్లాట్లు, అధిక వడ్డీల ఆశచూపి ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి సుమారు 32 లక్షల మంది డిపాజిటర్ల నుంచి దాదాపు 6,380 కోట్లకు పైగా డిపాజిట్లు సేకరించాయి. అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే దాదాపు 19.5 లక్షల మంది బాధితులు ఉన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రూ.10,000, రూ.20,000 లోపు ఉన్న చిన్న డిపాజిటర్లకు కొన్ని వందల కోట్లు చెల్లించినప్పటికీ, ఇంకా వేలాది మంది మీడియం, పెద్ద డిపాజిటర్లకు వేల కోట్ల రూపాయలు బకాయిపడి ఉన్నారు. అగ్రిగోల్డ్ గ్రూప్ కొనుగోలు చేసిన వేలాది ఎకరాల వ్యవసాయ భూములు, ప్లాట్లు, నివాస సముదాయాలు, గుంటూరు సమీపంలోని హాయ్‌లాండ్ అమ్యూజ్‌మెంట్ పార్క్ వంటి ఆస్తులను సీఐడీ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేశాయి. ప్రెజెంట్ మార్కెట్ వాల్యూ ప్రకారం చూస్తే, ఈడీ, సీఐడీల వద్ద స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ 6,000 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆస్తులను పారదర్శకంగా విక్రయిస్తే డిపాజిటర్ల బకాయిలు దాదాపుగా చెల్లించడానికి సరిపోతాయని అధికార యంత్రాంగం భావిస్తోంది. గతంలో 2014-19 టీడీపీ అధికారంలో ఉన్న సమయంలోనే అగ్రిగోల్డ్ ఆస్తులను ఈ-వేలం ద్వారా విక్రయించి డిపాజిటర్లకు సొమ్ము చెల్లించేందుకు హైకోర్టు పర్యవేక్షణలో ప్రయత్నాలు జరిగాయి. అయితే, ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ నేతలు, వారికి అనుకూల వర్గాలు కోర్టుల్లో వివిధ రకాల పిటిషన్లు వేయడం, ఆస్తుల విలువను తక్కువ చేసి చూపుతున్నారంటూ వివాదాలు రేపడం వల్ల వేలం ప్రక్రియ వేగం పుంజుకోలేకపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా దఫాల వారీగా కొంతమందే చెల్లింపులు చేయగలిగింది తప్ప, అటాచ్ చేసిన ప్రధాన ఆస్తులన్నింటినీ వేలం వేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేకపోయింది. ఆస్తులను అమ్మి బాధితులకు డబ్బులు పంచడం చూడానికి సులువుగా కనిపించినా.. దీని వెనుక సంక్లిష్టమైన లీగల్ చిక్కులు ఉన్నాయి. పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీకి ఉన్న హక్కులు, రాష్ట్ర సీఐడీ పరిధిలోని చట్టం కింద ఉన్న అటాచ్‌మెంట్ల మధ్య సమన్వయం సాధించి ఆస్తులను రిలీజ్ చేయించడం. అగ్రిగోల్డ్ యాజమాన్యం వివిధ బ్యాంకుల వద్ద ఆస్తులను కుదువబెట్టి రుణాలు తీసుకుంది. వాటి కోసం డెట్ రికవరీ ట్రిబ్యునల్ ద్వారా బ్యాంకులు తమకే మొదటి హక్కు ఉందంటూ హైకోర్టును ఆశ్రయించాయి.

కంపెనీ ప్రమోటర్లు కుటుంబ సభ్యులు, బెనామీల పేర్లపై పెట్టిన ఆస్తులపై వచ్చిన లీగల్ ఛాలెంజెస్ ను కూడా అధిగమించాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక కోర్టుల ఏర్పాటును వేగవంతం చేసి, కేబినెట్ సబ్‌కమిటీ ద్వారా బాధితుల డేటాబేస్‌ను సరి చూస్తోంది. పెద్ద పెద్ద ల్యాండ్ పార్సెళ్లను చిన్న ప్లాట్లుగా విభజించి వేలం వేయడం ద్వారా ఎక్కువ రాబడి రాబట్టవచ్చని ప్రతిపాదనలు ఉన్నాయి.

ప్రభుత్వం గనుక చట్టపరమైన అడ్డంకులను అధిగమించి, రాబోయే ఆరు నెలల గడువులోగా వేలం ప్రక్రియను పూర్తి చేసి డిపాజిటర్ల చేతికి డబ్బులు అందిస్తే.. అది ఒక చారిత్రాత్మక విజయంగా నిలుస్తుంది. దశాబ్ద కాలంగా నమ్మకం కోల్పోయిన లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది కొండంత అండగా మారడమే కాకుండా.. కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా మైలేజ్ తెచ్చిపెడుతుంది.

# కుప్పం ఎయిర్ పోర్టుపై తమిళ రాజకీయాల్లో చర్చ




**తిరుపతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో నిర్మించనున్న విమానాశ్రయం ప్రాజెక్టు ఇప్పుడు పొరుగు రాష్ట్రం తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ రాష్ట్రంలోని హోసూరు విమానాశ్రయ నిర్మాణానికి ఆటంకం కలుగుతోందని, దీని వెనుక పొరుగు రాష్ట్రాల ప్రమేయం ఉందనే ఆరోపణలతో తమిళనాడు అసెంబ్లీలో ప్రకంపనలు రేగాయి. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా డిఎంకే ఎమ్మెల్యే శ్రీనివాసన్ లేవనెత్తిన అంశం రాష్ట్రంలో రాజకీయ దుమారాన్ని రేపింది. హోసూరు విమానాశ్రయ ప్రాజెక్టును దెబ్బతీయడానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు కావాలనే అడ్డుపుల్లలు వేస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హోసూరు వంటి కీలక ప్రాంతంలో విమానాశ్రయం రావడం వల్ల పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అయితే పొరుగు రాష్ట్రాలు వ్యూహాత్మకంగా ఆ ప్రాజెక్టును ఆపేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారుఈ ఆరోపణలపై తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి కీర్తన స్పందిస్తూ, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలను ఖండించారు. పొరుగు రాష్ట్రాలు హోసూరు ప్రాజెక్టును అడ్డుకుంటున్నాయనడానికి ఎటువంటి ఆధారాలు లేవని ఆమె స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న అసంబద్ధమైన వార్తలను నమ్మి అసెంబ్లీ వేదికపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆమె ఎమ్మెల్యేకు హితవు పలికారు. పరిపాలనాపరమైన సమస్యలను రాజకీయ రంగు పులుమడం వల్ల అభివృద్ధి ప్రాజెక్టులకు నష్టం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. హోసూరు విమానాశ్రయ ప్రాజెక్టుకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలిస్తే, అందులో ప్రధానంగా సాంకేతికపరమైన అడ్డంకులు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. హోసూరు ప్రాంతం బెంగళూరుకు భౌగోళికంగా చాలా దగ్గరగా ఉండటం ఒక ప్రధాన సవాలు అంటున్నారు. ఇప్పటికే బెంగళూరులోని కెంపగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంతానికి సేవలందిస్తోందని, నిబంధనల ప్రకారం, ఒక ప్రధాన విమానాశ్రయం ఉన్న నిర్దిష్ట పరిధిలో మరొక విమానాశ్రయాన్ని నిర్మించాలంటే అనేక విమానయాన నియమాలను పాటించాల్సి ఉంటుందని చెబుతున్నారు. దీనితో పాటు, హోసూరులో ఉన్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ రక్షణ సౌకర్యాలు, అడ్డంకులు విమానాల రాకపోకలకు అనుమతులు లభించడంలో ప్రధాన ఆటంకాలుగా మారాయంటున్నారు. మరోవైపు, కుప్పం విమానాశ్రయం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో వేగంగా ముందుకు సాగుతోందని చెబుతున్నారు. భౌగోళికంగా కుప్పం కూడా బెంగళూరుకు దగ్గరగానే ఉన్నప్పటికీ, ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మక ఒప్పందాలతో ముందడుగు వేసిందని అంటున్నారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంతో సమన్వయం చేసుకుని, షరతులతో కూడిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందడంలో ప్రభుత్వం సఫలీకృతమైందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 1,788 ఎకరాల భూమి అవసరమని గుర్తించగా, ఇప్పటికే దాదాపు 1,300 ఎకరాల భూసేకరణ పూర్తికావడం ప్రాజెక్టు పురోగతికి నిదర్శనంగా చెబుతున్నారు. కుప్పంను లాజిస్టిక్స్ హబ్‌గా మార్చడం ద్వారా చిత్తూరు జిల్లా పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# తిరుమల శ్రీవారి భక్తుల వసతి కష్టాలకు చెక్



**తిరుమల,** : తిరుమల శ్రీవారి భక్తుల వసతి కష్టాలకు చెక్ పెడుతూ టీటీడీ కొత్తగా నిర్మించిన రెండు వసతి సముదాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. తిరుపతిలో భక్తుల కోసం నిర్మించిన శ్రీపాదం, అచ్యుతం వసతి సముదాయాలను బ్రహ్మోత్సవాల సమయంలో ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ రెండు వసతి సముదాయాలలో దాదాపు 10,000 మంది భక్తులకు వసతి కల్పించవచ్చు. మొత్తం వెయ్యికిపైగా గదులు అందుబాటులోకి రానున్నాయి.. తిరుమలలో 60 వేల మంది యాత్రికులకు వసతి కల్పించేలా 7600 గదులు, 5 పీఏసీలు ఉన్నాయి. తిరుమలలో ప్రస్తుతం ఉన్న వసతి గదులు భక్తులకు సరిపోవడం లేదు.. అలాగని కొత్తగా అక్కడ సముదాయాలు నిర్మించలేని పరిస్థితులు ఉన్నాయి. ఒకవేళ తిరుమలలో వసతి గదులు దొరకకపోతే భక్తుల కోసం తిరుపతిలో శ్రీనివాసం, మాధవం, విష్ణునివాసం, పద్మావతి అతిథి గృహం ఉన్నాయి. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరగడంతో వసతి గదులు సరిపోవడం లేదు.. ఈ సమస్యకు చెక్ పెట్టేలా కొత్తగా నిర్మించిన మరో రెండు వసతి సముదాయాలు అందుబాటులోకి రాబోతున్నారు. తిరుపతి రైల్వే స్టేషన్ వెనుక గోవిందరాజస్వామి సత్రాల స్థానంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీపాదం, అచ్యుతం వసతి సముదాయాల పనులు ముగింపు దశకు వచ్చాయి. ప్రధాన భవనాలు, గదుల నిర్మాణం పూర్తికాగా.. విద్యుత్, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. వచ్చే నెలలో జరగబోయే బ్రహ్మోత్సవాల సమయంలో వీటిని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. శ్రీపాదం, అచ్యుతం వసతి సముదాయాలను దాదాపు రూ.600 కోట్ల వ్యయంతో, అధునాతన వసతులతో నిర్మిస్తున్నారు. ఈ శ్రీపాదం, అచ్యుత భవనాలు తొమ్మిది అంతస్తులతో నిర్మిస్తున్నారు. ఒక్కో భవనంలో 532 గదులు చొప్పున మొత్తం 1064 గదులు ఉంటాయి.. ఈ రెండు సముదాయాలలో కలిపి 10వేల మంది భక్తులకు వసతి కల్పించవచ్చు. అచ్యుతం, శ్రీపాదం వసతి సముదాయాల్లోని భవనాల్లో రిసెప్షన్, అన్నదానం, డార్మెటరీలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.. దాదాపు 7వేల మంది భక్తులకు సరిపోయేలా లాకర్ల సౌకర్యం కూడా అందుబాటులోకి రానుంది. ఈ రెండు వసతి సముదాయాల నిర్మించాలని 2022లో అప్పటి టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. కానీ నిర్మాణ పనులు 2024 మార్చిలో ప్రారంభంకాగా.. 2026 ఏప్రిల్‌కు పూర్తి చేయాలని భావించారు. కానీ పనులు కాస్త ఆలస్యం కావడంతో బ్రహ్మోత్సవాల సమయంలో ప్రారంభించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# ఆర్థరాత్రి టన్నెల్ లో మంత్రి నిమ్మల పరిశీలన




విజయవాడ : వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్ -2 లో 12 వ కి . మీ దగ్గర చిక్కుకున్న టన్నెల్ బోరింగ్ మిషన్ వెలికితీత పనులను స్వయంగా పరిశీలించేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు రాత్రి 11 గంటలకు టన్నెల్ లోకి వెళ్లారు. అయన వెంట ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి నిరీక్షణ బాబు మరియు ఇరిగేషన్ అధికారులు, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులు వున్నారు. అర్ధరాత్రి దాదాపు 4 గంటల పాటు టన్నెల్ లో టీబీఎం వెలికితీత పనులు, లైనింగ్ పనులను మంతరి స్వయం గా పరిశీలించారు.

## హాలీవుడ్‌లో ప్రియాంక చోప్రా సరికొత్త చరిత్ర....




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' మూవీతో చాలా ఏళ్ల తర్వాత తెలుగు ఇండస్ట్రీకి రీ ఎంట్రీ ఇవ్వనుండటం విశేషం. ఇందులో సూపర్ స్టార్ మహేష్ బాబుకు జోడీగా కనిపించబోతున్నారు. భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాబోతుండగా.. ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్‌లో బిజీగా ఉన్న ప్రియాంక చోప్రా.. హాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో వరుసగా భారీ అవకాశాలు దక్కించుకుంటున్న ఆమె, ఇప్పుడు మరొక క్రేజీ హాలీవుడ్ చిత్రంలో నటించేందుకు సిద్ధమయ్యారు. ఆస్కార్ అవార్డు పొందిన దిగ్గజ నటుడు రస్సెల్ క్రోతో కలిసి 'బ్లూఫైట్' అనే భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో ప్రియాంక కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ప్రెడేటర్స్' సినిమా, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'స్ట్రేంజర్ థింగ్స్' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించిన దర్శకుడు నిమ్రోడ్ అంతాల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ కెనడా టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లో అధికారికంగా ప్రదర్శించనున్నారట. అంతేకాకుండా, ఈ ఏడాది చివర్లో ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ సముద్ర తీర ప్రాంతంలో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుందని టాక్. ఈ సినిమా కథ కాంగో దేశంలోని ప్రమాదకరమైన ప్రదేశంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడ ఎవరికీ తెలియని ఒక విచిత్రమైన విమానాన్ని కనుగొనడానికి వెళ్లే రహస్య మిషన్ చుట్టూ కథ నడుస్తుందట. ఈ ప్రయాణంలో ఎదురయ్యే ఊహించని ప్రమాదాలు, ఉత్కంఠభరిత ఘట్టాలలో ప్రియాంక చోప్రా పాత్ర ఎంతో కీలకంగా ఉండబోతోందని టాక్. సైన్స్ ఫిక్షన్ కథ అయినప్పటికీ, ఇందులో ప్రియాంక నటన ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా ఉంటుందని చిత్ర నిర్మాతలు చెబుతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

# వివాదాస్పద వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన విశాల్



తమిళ స్టార్ హీరో విశాల్, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో విశాల్ మాట్లాడుతూ, సీఎం విజయ్‌తో తనకున్న ప్రత్యేకమైన సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. తాను విజయ్ గారిని కలిసినప్పుడు ఒక ముఖ్యమంత్రిని కలుస్తున్నాననే భావన కలగలేదని విశాల్ తెలిపారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులందరినీ కలిసినప్పటికీ, ఆయన్ని మాత్రం ఎంతో ఆప్యాయంగా డార్లింగ్ అని పిలిచానని చెప్పారు. 'మార్క్ ఆంటోనీ' సినిమా టీజర్ వేడుకలో విజయ్‌కు కథ చెప్పడానికి సమయం అడిగిన విషయాన్ని గుర్తు చేయగా ఆయన చిరునవ్వు చిందించారని పేర్కొన్నారు. విజయ్ ఇక సినిమాల్లో నటించడం లేదు కాబట్టి, ఆయన కోసం రాసుకున్న ఆ కథతో తనే స్వయంగా సినిమా తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే చిత్ర పరిశ్రమను వేధిస్తున్న రెట్టింపు పన్ను సమస్యపై ముఖ్యమంత్రి దృష్టి సారిస్తారని తాను భావిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాజ్‌మోహన్ గురించి తాను చేసిన వ్యాఖ్యలను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారని విశాల్ వివరణ ఇచ్చారు. రాజ్‌మోహన్ గారిని తక్కువ చేసి మాట్లాడలేదని, అనవసరంగా కొందరు ఇందులో కులాన్ని కూడా లాగుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ ఎన్నో ఏళ్ల పాటు హీరోగా విజయవంతమైన కెరీర్‌ను కొనసాగించారు. ప్రస్తుతం ఎక్కువగా కీలక, విభిన్న పాత్రల్లో నటిస్తూ, అప్పుడప్పుడు హీరోగానూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. తాజాగా ఆయన 'అబ్జెక్షన్ మై లార్డ్' వెబ్ సిరీస్‌తో ఓటీటీలోకి అడుగుపెట్టారు.

ఇటీవల జీ5లో విడుదలైన ఈ సిరీస్‌కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం 'డ్రామా జూనియర్స్ సీజన్ 9'కు శ్రీకాంత్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. టెలివిజన్‌లోకి తన ఎంట్రీ వెనుక ఉన్న కారణాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ.. చాలా కాలంగా నాకు టీవీ షోల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. కానీ నేను వాటిని తిరస్కరిస్తూ వచ్చాను. అయితే నాగార్జున పలు టీవీ షోలకు హోస్ట్‌గా వ్యవహరించడం, అలాగే ప్రస్తుతం స్టార్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న అనిల్ రావిపూడి కూడా టీవీ షోల్లో కనిపించడం చూసి.. 'నేను చేస్తే తప్పేంటి?' అని అనిపించిందని చెప్పారు. అదే సమయంలో జీ తెలుగులో ప్రసారమవుతున్న 'డ్రామా జూనియర్స్' షో నుంచి ఆఫర్ వచ్చింది. ఆ కార్యక్రమానికి అనిల్ రావిపూడి కూడా జడ్జిగా ఉన్నారు. ఆయన 'రండి సార్.. మేమంతా ఉన్నాం, చూసుకుంటాం' అంటూ ధైర్యం చెప్పడంతో నేను కూడా జడ్జిగా బాధ్యతలు స్వీకరించానని శ్రీకాంత్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ షోకు శ్రీకాంత్, అనిల్ రావిపూడి, రోజా జడ్జిలుగా వ్యవహరిస్తుండగా, సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా అలరిస్తున్నారు.


## అలరించే 'హుషార్ పిట్టలు'



అన్షు, వాసవి గణేషన్ జంటగా నటించిన చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడి యెస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించారు.

భిక్షు దర్శకుడు. ఈ చిత్రాన్ని ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు ఈనెల 15న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాయి. ఈ చిత్రం ట్రైలర్‌ను ఈనెల 10న విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు భిక్షు మాట్లాడుతూ ,'మా సినిమాను 15న విడుదల చేస్తున్నాం. కానీ, బుక్ మై షోలో ఇప్పటి నుంచే టిక్కెట్స్ సేల్ చేస్తున్నాం. ఈ సినిమా చూసి అం దరూ మరొకరికి రికమెండ్ చేస్తారు. దర్శకుడు కావాలన్న నా డ్రీమ్ నెరవేరింది. ట్రైలర్ చూసిన తరువాత సినిమా మీద అందరి ఒపినియన్ మారిపోతుంది' అని తెలిపారు. 'ఈ సినిమా నచ్చి సపోర్ట్ చేస్తు న్నాను. తప్పకుండా ఈ సినిమా హిట్ కాబోతుందనే ఆత్మవిశ్వాసం అందరిలో కనిపిస్తుంది. సినిమా చూడగానే నాకు కూడా ఈ సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం కలిగింది.


## కీర్తి, ప్రఖ్యాతలను సాధించే క్రమంలో స్వేచ్ఛను కోల్పోవాల్సి వస్తుంది



విజయాలు లేక కాస్త వెనకబడిన యంగ్ బ్యూటీ రాశీ ఖన్నాకు ఒక్కసారిగా బంపర్ ఆఫర్ తగిలిన విషయం తెలిసిందే. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ధర్మన్'లో ఆమెకు హీరోయిన్‌గా నటించే గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సీనియర్ నటి సిమ్రాన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదలవుతూనే నెట్టింట భారీ హైప్ క్రియేట్ చేయగా, తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ ఖన్నా రజినీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని, సెట్స్‌లో ఆయనతో జరిపిన ఆసక్తికర సంభాషణలను పంచుకున్నారు. ఈ సినిమాలో తన పాత్ర స్వభావం గురించి, రజినీకాంత్‌తో కలిసి పనిచేసిన అద్భుతమైన అనుభవం గురించి మాట్లాడుతూ.. ఈ చిత్రంలో తన పాత్ర కథకు భావోద్వేగపరంగా కేంద్రంగా ఉంటుందని ఆమె తెలిపారు. రజినీకాంత్ పోషిస్తున్న ధర్మన్ పాత్రను ఒక మంచి వ్యక్తిగా తీర్చిదిద్దడంలో తన పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. దర్శకుడు అశ్వత్ తనకు ఈ కథ చెప్పినప్పుడు వెంటనే బాగా నచ్చేసిందని, కథలో ఎంతో హృదయపూర్వకమైన ఎమోషన్ ఉందని రాశీ ఖన్నా చెప్పారు. దానికితోడు రజినీకాంత్ వంటి లెజెండరీ నటుడితో కలసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడంతో తాను ఎంతో సంతోషంగా ఓకే చెప్పినట్లు పేర్కొన్నారు. రజినీకాంత్ సెట్స్‌లో చూపించే వినయం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని రాశీ ఖన్నా తెలిపారు.

నటులు ఒక రకంగా ఖైదీల లాంటి వారని రజినీ సర్ చెప్పిన ఒక మాట తన మనసులో బాగా నాటుకుపోయిందని ఆమె అన్నారు. కీర్తి, ప్రఖ్యాతలను సాధించే క్రమంలో నటులు తమ జీవితంలోని కొంత స్వేచ్ఛను కోల్పోవలసి వస్తుందనే విషయాన్ని ఆయన మాటల ద్వారా తెలుసుకున్నానని వివరించారు. షూటింగ్ సమయంలో తమ ఇద్దరి మధ్య ఆధ్యాత్మికత, అంతర్గత ఎదుగుదల, ప్రశాంతత ,ఆత్మజ్ఞానం గురించిన అనేక సంభాషణలు జరిగాయని చెప్పుకొచ్చారు.

## గ్లామర్ రోల్స్ చేయాలనే ఆసక్తితో ఆ పాత్ర చేశా



అలనాటి స్టార్ హీరోయిన్లలో ఒకరైన మీనా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో అగ్ర కథానాయికగా ఎన్నో సంవత్సరాలు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అనేక మంది స్టార్ హీరోల సరసన నటించి తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రస్తుతం సినిమాల సంఖ్య తగ్గించిన మీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన కెరీర్ ప్రారంభ రోజుల్లో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మీనా మాట్లాడుతూ... కెరీర్ ప్రారంభంలో నాతో పోలిస్తే గ్లామర్ పాత్రలు చేసిన హీరోయిన్లకు ఎక్కువ ఆదరణ, గుర్తింపు లభించేది. అది చూసి నేనూ అలాంటి పాత్రలు చేయాలనే ఆసక్తి చూపాను. అదే సమయంలో ప్రభుదేవా హీరోగా తెరకెక్కిన ఓ సినిమాలో అవకాశం వచ్చింది. ఆ చిత్రంలో స్విమ్‌సూట్ ధరించి నటించాల్సి వచ్చింది. షూటింగ్‌కు సిద్ధమై స్విమ్‌సూట్ వేసుకున్న తర్వాత అద్దంలో నన్ను నేను చూసుకుని అసౌకర్యంగా ఫీల్ అయ్యాను. డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు రావడానికే చాలా సిగ్గేసింది.

ఆ దుస్తుల్లో డ్యాన్స్ చేయడం, నటించడం కూడా చాలా ఇబ్బందిగా అనిపించిందని తెలిపారు. గ్లామర్ పాత్రలు చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, ఆ అనుభవం తనను తీవ్ర అసౌకర్యానికి గురి చేసిందని మీనా వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో జరిగిన ఆ సంఘటన ఇప్పటికీ తనకు గుర్తుండిపోయిందని ఆమె చెప్పుకొచ్చారు.

# ఆ దర్శకుడి కోసం నేను.. జివి ప్రకాష్ నరకం అనుభవించాం



ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సంగీత దర్శకుడు జివి ప్రకాష్ గురించి, అలాగే దర్శకుడు అనిల్ రావిపూడి కోసం తాము ఎదుర్కొన్న కష్టాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. అనంత శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జీవీ ప్రకాష్ గారి సంగీత సారథ్యంలో రూపొందుతున్న 'శ్రీ శ్రీ', 'ఇరుముడి', అలాగే అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రాలకు నేను పని చేస్తున్నాను.

అనిల్ రావిపూడి గారి సినిమా కోసం మేమిద్దరం నిజంగానే నరకం అనుభవించాం. కొంతకాలం క్రితం ఓ పాటకు సంబంధించిన ప్రమోషనల్ వీడియో కోసం మమ్మల్ని ఇసుకలో పాతిపెట్టిన విషయం తెలిసిందే. ఆ వీడియో చిత్రీకరణలో నన్ను దాదాపు గంటసేపు ఇసుకలో ఉంచారు. ఇసుక బరువు మొత్తం నా కాళ్లపై పడటంతో చాలా ఇబ్బంది పడ్డాను. అయితే అనిల్ రావిపూడి గారి కోసం ఎలాంటి కష్టం చేసినా ఆనందంగానే ఉంటుంది. ఆయన సినిమా కోసం, దాన్ని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు చేసే ప్రమోషన్ విధానం అద్భుతంగా ఉంటుంది. అందుకే ఆయనంటే నాకు చాలా ఇష్టం అని తెలిపారు. అంతేకాక నాకంటే జివి ప్రకాష్ గారే ఆ ప్రమోషనల్ వీడియో కోసం ఎక్కువ కష్టపడ్డారు. నన్ను గంటసేపు మాత్రమే ఇసుకలో ఉంచితే, ఆయనను ఏకంగా మూడు గంటల పాటు ఇసుకలోనే ఉంచారు. బయటకు తీసిన తర్వాత ఆయన కాళ్లు వంగిపోయాయి. అవి మళ్లీ సాధారణ స్థితికి రావడానికి దాదాపు ఐదు నిమిషాలు పట్టింది. ఆ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కోసం ఆయన కూడా ఎంతో శ్రమించారని అనంత శ్రీరామ్ చెప్పుకొచ్చారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com